ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ★★★ Telephone : 1343

చందారేట్లు

	ఏజంట్ల ద్వారా	పోస్టులో
	ఉ. కప్రై.	ఉ. కప్రై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్ ,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334. విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120192

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్, లైన్ బ్లాకులు సకాలంలో చేసియివ్వగలము
వివరాలకు క్రింది చిరునామాకు వ్రాయండి :
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334. విజయవాడ-2

సంపుటి 3 : : సంచిక 105 | విజయవాడ, అక్టోబర్ 16, 1962 మంగళవారం | 6 పేజీలు : : 7 నయాపైసలు

ఇండియా సరిహద్దులలో చైనా, పాకిస్తాన్‌ల దుశ్చర్యలు

కొలంబోలో పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో నెహ్రూ తీవ్ర నిరసన

బర్మాతో సంధి ద్వారా మెక్‌మోహన్ శ్రేణిని చైనా గుర్తించి వున్నట్టు విశదీకరణ

తమకు లేని సరిహద్దుపై కరాచీ, పెకింగ్‌లు చర్చలు కొనసాగించడం విపరీతమని భారత ప్రధాని వ్యాఖ్య

"రెండవ బాండుంగ్ మహాసభకు ఇది సమయం కాదు"

కొలంబో, అక్టోబర్ 15—

సరిహద్దు సమస్యను శాంతియుత పద్ధతులలో పరిష్కరించుకొనడానికి ఇండియా సమస్త చర్యలను తీసికొంటున్నదని, కాని, చైనా ముందుగా దురాక్రమణ జరిపిన తర్వాత చర్చలు జరిపే పద్ధతిని అవలంబిస్తున్నదని ప్రధాని నెహ్రూ నే డిక్కడ స్పష్టం చేశారు.

ఈ కారణం చేతనే దురాక్రమణ జరిపిన ప్రాంతాలనుంచి చైనా ముందుగా వైదొలగితేనే చర్చలు జరపడానికి తాము సంసిద్ధం కాగలమని విశదం చేసినట్టు కూడా శ్రీ నెహ్రూ ప్రకటించారు.

ప్రధాని నెహ్రూ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఈశాన్యసరిహద్దు ప్రాంతంలో ఎట్టి సంఘటనలు జరగకముందు ప్రధాన వివాదాన్ని గురించి కాక ఉద్రిక్తతను తగ్గించి చర్చలకు అనువైన వాతావరణాన్ని కల్పించడానికి దోహదమివ్వగల చర్యలను గురించి ఉభయ దేశాల అధికారులు సమావేశమై పరిశీలించాలని చైనాకు ఇండియా సూచించిందని తెలిపారు.

కాని, అటు తర్వాత ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో సంఘటనలు జరిగాయని. అందుచేత ఎట్టి చర్యలైనజరగడానికిముందు దురాక్రమణ జరిపిన ప్రాంతాలనుంచి చైనీయులు ముందుగా ఉపసంహరించుకోవాలని ఇండియా తెలియ జేసిందని ప్రధాని నెహ్రూ అన్నారు

అదినుంచి ఇండియా సరిహద్దు ఎంత వరకు ఉన్నదో తాము చైనావారికి తెలియజేస్తూనే వున్నామని ఇండియా సరిహద్దు గురించి చైనావారు ఎన్నడో అనుమానాన్ని వ్యక్తపరచలేదని, కాని ఇప్పుడు వారు ఈ ప్రాంతం తమదనో, ఆ ప్రాంతం తమదనో చెప్పడం మొదలు పెట్టారని, ఇది చాల అసాధారమైన పరిస్థితి అని, దానిని ఎదుర్కొనడం కష్టసాధ్యమని ప్రధాని నెహ్రూ వివరించారు.

ఒక ప్రశ్నకు బదులు చెబుతూ, చైనా, బర్మాలు ఇటీవల కుదుర్చుకొన్న ఒప్పందం ప్రకారం బర్మా సరిహద్దుగా మెక్‌మోహన్ శ్రేణిని చైనా అంగీకరించిందని శ్రీ నెహ్రూ తెలిపారు,

చైనాపట్లకాని, చైనా ప్రజలపట్లకాని ఇండియాకు విద్వేషంలేదని, చైనాకు చెందిన అంగుళం భూభాగాన్ని కూడా ఇండియా వాంఛించడంలేదని, కాని నేడు తన శాంతియుత విధానానికి పూర్తిగా వ్యతిరేకమైన విధానాన్ని ఇండియా అనుసరించవలసిన పరిస్థితి ఏర్పడిందని ప్రధాని నెహ్రూ విశదం చేశారు.

ప్రధాని నెహ్రూ నే డిక్కడ భారతీయుల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని తెలియజేశారు.

అట్టి పరిస్థితిని ఇండియా ఎదుర్కొంటూ వున్నదని. ఆ పరిస్థితికి ఇండియా ఎన్నటికీ కారణం కాదని, శాంతియుత పద్ధతులలో చైనాను ఎదుర్కొనడం కష్టసాధ్యం అయినందువల్లనే తాను అందుకు భిన్నమైన మార్గాన్ని అవలంబించవలసి వచ్చిందని శ్రీ నెహ్రూ చెప్పారు.

సింహళంలోని భారతీయుల సమస్య

సింహళంలో పౌరసత్వం లేకుండా నివసిస్తున్న భారతీయుల సమస్య విషయమై తాను, సింహళం ప్రధాని చర్చలుజరపలేదని శ్రీ నెహ్రూ చెప్పారు.

అయితే, ఈ విషయమై తాను ఆసక్తి చూపుతున్నానని, ఈ సమస్యకు సంతృప్తికరమైన పరిష్కార మార్గాన్ని కనుగొనడం సంతోషదాయకం కాగలదని ఆయన అన్నారు.

ఈ విషయంలో వివరాలను పరిశీలించడానికి అధికారస్థాయిని ప్రయత్నాలు జరుగుతాయని. ఆటుతర్వాత ఉన్నతస్థాయిని చర్చలు జరగగలవని శ్రీ నెహ్రూ సూచించారు.

ఇండియా, సింహళంల మధ్య ప్రయాణాల గురించి తెలియజేస్తూ, ప్రయాణ నిబంధనలను సడలించడానికి ఏదైనా చర్యను తీసికొనవలెనని తాను భావిస్తున్నానని, చిక్కులను పరిష్కరించుకొనడానికి అది నాంది కాగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

రెండవ బాండుంగ్ మహాసభను నిర్వహించడానికి ప్రస్తుత పరిస్థితి అనుగుణంగా లేదన్న అభిప్రాయాన్ని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించారు.

ఈ మహాసభకు చెందిన రాజ్యాలమధ్య పెక్కు వివాదాలు కలవని, కావున ప్రస్తుత సమయంలో అట్టి మహాసభ ప్రయోజనకరం కాజాలదని ఆయన స్పష్టంచేశారు.

తమకు చెందని భూభాగం విషయమై చైనాతో, ఒప్పందం కుదుర్చుకొనడానికి ఏర్పడ్డ సంసిద్ధత సముచితం కాజాలదని పాకిస్తాన్‌కు ఇండియా తెలియజేసినట్టు శ్రీ నెహ్రూ ప్రకటించారు

చైనా వార్తా సంస్థ కొత్త ఆరోపణ

భారత విమానాలు తమ భూభాగాన్ని అతిక్రమించినవట

పెకింగ్, అక్టోబర్ 15— గత శనివారం నాడు భారత - చైనా సరిహద్దులలో రెండు

[మిగతా 8 వ కాలంలో]

"స్టాటిస్టిక్స్" కేంద్ర సాంకేతిక సలహా సంఘ సమావేశాన్ని మొన్న 11 వ తేదీన ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించిన ప్లానింగ్‌మంత్రి శ్రీ చెన్నారెడ్డి

సింహళ ప్రజలతో సంపూర్ణ సహకారం

అక్కడ నివసిస్తున్న ప్రతి భారతీయుని కర్తవ్యం ఇదేనని శ్రీ నెహ్రూ ఉద్బోధ

కొలంబో, అక్టోబర్ 15—

ప్రధాని నెహ్రూ నే డిక్కడ భారతీయుల సమావేశంలో ప్రసంగిస్తూ ఉభయ దేశాల మధ్య స్నేహసంబంధాలను పెంపొందించవలసిన బాధ్యత ఇక్కడ భారతీయులపై వున్నదని, సింహళం ప్రజలతో సహకరించడానికే తా మిక్కడ వున్నామని వారు నిరూపించాలని ఉద్బోధించారు.

ప్రధాని నెహ్రూ గౌరవార్థం కొలంబోలోని 30 భారతీయ సంఘాలవారు ఒక సన్మానసభ ఏర్పాటు చేశారు.

ప్రస్తుతం ఇండియాను ఎదుర్కొంటున్న సమస్యలలో దేశాభివృద్ధి ప్రధానమైనదని ఆయన అన్నారు ప్రజలందరికీ సమానావకాశాలు కల్పించవలెనన్నది తమ ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు.

కష్టించి కృషి చేయడంద్వారా మాత్రమే ఈ గమ్యాన్ని చేరుకొనగలమన్న విషయాన్ని భారత ప్రజలు క్రమక్రమేణ గుర్తిస్తున్నారని ఆయన అన్నారు.

ఇండో - పాక్ సంబంధాలు

పాకిస్తాన్‌ను గురించి ప్రస్తావిస్తూ దేశ విభజన జరిగిన తర్వాత పరస్పరం సహకరించుకొనగలమని ఆశించామని ఆయన అన్నారు.

అయితే ఈ విభజన జరిగిన తర్వాత ఉభయ దేశాల మధ్య కొన్ని చిక్కులు ఏర్పడినవని ఆయన అన్నారు.

ఈ చిక్కులు త్వరితంగా పరిష్కారమై, ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలు నెలకొనగలవన్న ఆశాభావాన్ని ప్రధాని నెహ్రూ వ్యక్తపరిచారు.

ఇండియా చైనాపై దురాక్రమణ చేస్తున్నదట

పాకిస్తాన్ పత్రికల విమత శీర్షికలు

కరాచి, అక్టోబర్ 15— ఈశాన్య సరిహద్దులలో ఇటీవల జరిగిన సంఘర్షణలను గురించి వార్తలను ప్రకటిస్తున్నప్పుడు పాకిస్తాన్ రేడియో, పత్రికలు ఇండియా దురాక్రమణ జరిపిన దేశంగా చిత్రిస్తున్నవి.

"యుద్ధ మార్గంలో ఇండియా" అన్న శీర్షికల క్రింద పాకిస్తాన్ పత్రికలు ఈ సరిహద్దు సంఘర్షణ వార్తలను ప్రచురిస్తున్నవి ఈ పత్రికలు చైనా ప్రకటనలకే అధిక ప్రాముఖ్య మిస్తున్నవి.

చైనా, పాకిస్తాన్‌ల మధ్య సుహృద్భావ సంబంధాలు అభివృద్ధి చెందుతున్నవని ఆ పత్రికలు ప్రకటిస్తున్నవి.

కరాచీనుంచి వెలువడుతున్న "డాన్" పత్రిక చైనా-పాకిస్తాన్ "సరిహద్దు సంభాషణలు" అత్యంత సుహృద్భావ వాతావరణంలో ప్రారంభమైనవని పతాకశీర్షిక పెట్టింది.

ఇండియా మూడు దేశాలతో—చైనా, నేపాల్, పాకిస్తాన్-యుద్ధం చేయడానికి సిద్ధంగా వున్నదని చిత్రించే వ్యంగ్యచిత్రాన్ని కూడా ఆ పత్రిక ప్రచురించింది. "చైనాపై దురాక్రమణ" "నేపాల్‌లో జోక్యం," పాకిస్తాన్ సరిహద్దులలో దురాక్రమణ" అని ఆనక్షత్ర వర్ణించింది.

(3 కాలం తరువాయి)

భారత విమానాలు చైనా భూభాగంపై ఎగిరినవని నవ చైనా వార్తా సంస్థ నిన్న ఆరోపించింది.

వాటిలో ఒక విమానం టిబెట్‌లోని మిగిటున్ ప్రాంతంలో ఎగిరినదని, అక్కడ వున్న గస్తీ కేంద్రం చుట్టూ తిరిగిందని ఆ వార్తా సంస్థ ఆరోపించింది.

తర్వాత మరొక విమానం సాంగ్‌పానది వెంబడి ఎగిరిందని కూడా ఆ వార్తా సంస్థ తెలియజేసింది.

ఇండియా దురాక్రమణ జరిపిందని చైనా నిరసన తెలియజేసిన వెంటనే ఆ వార్తాసంస్థ పై విధంగా ఆరోపించింది.

పంచదార ఎగుమతిపై సెస్సు రద్దు

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం కొత్త నిర్ణయం

అన్ని జిల్లా కేంద్రాలలో ప్రభుత్వోద్యోగులకు వినియోగదారుల సహకార సంఘాల ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 15—

రాష్ట్రం నుంచి ఎగుమతి చేసే పంచదారపై సెస్సును వసూలు చేయరాదని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు నిశ్చయించింది.

హైదరాబాద్, విజయవాడ, బందరులలో, మిగిలిన అన్ని జిల్లా కేంద్రాలలో ప్రభుత్వోద్యోగులకు వినియోగ దారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ సంవత్సరం మొత్తం 5687 టన్నుల పంచదారను ఎగుమతి చేయడానికి కోటాను మంజూరు చేశారు.

సెస్సు రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరుతున్న మొత్తం ఆదాయం మూడు లక్షల రూపాయలు.

పంచదార ఎగుమతులలో ఫ్యాక్టరీలకు నష్టాలుకలుగుతున్నవని. అందుచేత సెస్సును రద్దుచేయడానికి మంత్రివర్గం నిశ్చయించిందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు విలేకరులతో చెప్పారు.

ఆంధ్ర కో-ఆపరేటివ్ బ్యాంకి

విజయవాడలోని ఆంధ్ర స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకివారు ఎదువులను కొనుగోలు చేసి, సరఫరాచేసే నిమిత్తం ఇండియా స్టేట్ బ్యాంకి నుంచి ఒక కోటి రూపాయల మేరకు అప్పును తీసికొనే సందర్భంలో హామీ వుండడానికి మంత్రివర్గం నిశ్చయించింది.

వినియోగదారుల సహకారసంఘాలు

హైదరాబాద్, విజయవాడ, బందరులలో మిగిలిన అన్ని జిల్లా కేంద్రాలలో ప్రభుత్వోద్యోగులకు వినియోగదారుల సహకారసంఘాలను ఏర్పాటు చేయడానికికూడా ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ నిర్ణయప్రకారం ప్రభుత్వం ఈ సొసైటీలలో వాటాలను కూడా తీసికొంటుంది.

ఈ సంఘాలను నిర్వహించడానికి నియమించే సిబ్బందికి కాగల ఖర్చును, గిడ్డంగుల అద్దెనుకూడా భరించడానికి ప్రభుత్వం అంగీకరించింది.

ఈ సంఘాలపై వచ్చే రెండేళ్ళకు 14.8 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.

ఈ సొసైటీలు స్టేట్ బ్యాంకినుంచి అప్పులను తీసికొనడానికి కూడా హామీ నివ్వడానికి కూడా ప్రభుత్వం నమ్మతించింది. ఈ సొసైటీలు మొత్తం 74 లక్షలవరకు అప్పును తీసికొనవచ్చు.

రాష్ట్రంలో మొత్తం రెండులక్షలమంది ప్రభుత్వోద్యోగులు వున్నారు.

ప్రారంభంలో ఈ సంఘాలవల్ల ఇరవై వేల మందికి లాభంకగలదని భావిస్తున్నారు.

ఈ సంఘాలు పలపంతమైన పక్షంలో వాటిని విస్తరింపజేయగలరనికూడా ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

ఈ సంఘాల ఫలితంగా ప్రతి ప్రభుత్వోద్యోగికి నెలసరి కనీసం పది, పన్నెండు రూపాయల వరకు పొదుపు కాగలదని అంచనా వేస్తున్నారు.

ఈ సొసైటీలను ప్రభుత్వోద్యోగులు నడుపుతారు.

హైదరాబాద్ ఫెర్టిలైజర్స్ కంపెనీ

హైదరాబాద్ కెమికల్స్, ఫెర్టిలైజర్స్ కంపెనీవారు పెట్టుబడి విస్తరణ నిమిత్తం హైదరాబాద్ స్టేట్ బ్యాంకి నుంచి తీసికొనదలచిన 34 లక్షల రూపాయల అప్పుకు గ్యారంటీ ఇవ్వడానికి కూడా రాష్ట్ర మంత్రివర్గం నిశ్చయించింది

కేరళలో 1962-63 లో ఏడు పారిశ్రామిక వాటికలు నెలకొల్పబడగలవని పరిశ్రమల మంత్రి శ్రీ దామోదర మీనన్ ఈ నెల 15 వ తేదీన రాష్ట్ర అసెంబ్లీలో తెలియజేశారు.

కామన్వెల్త్ దేశాలు

ఒకే ఆర్థిక సంస్థగా రూపొందజాలవని మాక్మిలన్ వివరణ

లాండన్, వేల్స్, అక్టోబర్ 14 — బ్రిటన్ యూరపియన్ కామన్ మార్కెట్టులో చేరినట్లయితే, ప్రపంచ వాణిజ్యాన్ని పునర్వ్యవస్థీకరించడంలో ప్రతమ కర్తగాగలదని ప్రధాని మాక్మిలన్ నిన్న ఇక్కడ చెప్పారు.

"కామన్వెల్త్" అర్థికంగా ఒక సమైక్య సంస్థ కాదని. కాకూడదని ఆయనఅన్నారు.

గడచిన రెండు ప్రపంచ యుద్ధాల కాలంలోను, కామన్వెల్త్ దేశాలు రాజకీయంగాను, సైనికంగాను పరస్పరం ఒడిదుడికలతో లేవనికూడా శ్రీ మాక్మిలన్ తెలిపారు.

బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ తుది సమావేశంలో శ్రీ మాక్మిలన్ ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

బెర్లిన్ సమస్య

పశ్చిమ రాజ్యాల సూచనకు రష్యా తిరస్కృతి

మాస్కో, అక్టోబర్ 14 — బెర్లిన్ సమస్యపై నిన్నర్రాత్రి మాస్కోలోని మూడు పశ్చిమ రాజ్యాల రాయబారులకు సోవియెట్ ప్రభుత్వం కొత్త లేఖను అందజేసింది.

సెప్టెంబర్ 25 వ తేదీన మాస్కోలో మూడు పశ్చిమరాజ్యాల రాయబారులు అందజేసిన ప్రతిపాదనను సోవియెట్ యూనియన్ తిరస్కరించింది.

"కాస్ట్రో ప్రభుత్వం పతనం తప్పదు"

ప్రెసిడెంట్ కెనెడీ ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 15 — క్యూబాలో డాక్టర్ కాస్ట్రో ప్రభుత్వం పతనం తప్పదని అమెరికా ప్రెసిడెంట్ కెనెడీ నేడొక చెలివిజన్ ఇంటర్వ్యూలో ఉద్ఘాటించారు.

అమెరికన్ కాంగ్రెసు ఎన్నికల ప్రచారం సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ ఇలా అన్నారు :

"మనం క్యూబాను గురించి ఆందోళన చెందుతున్నాము. కాస్ట్రోను ఒంటరిగా చేయడానికి మనం అనేక చర్యలను తీసుకొంటున్నాము. కాస్ట్రో ప్రభుత్వం త్వరలో పతనం కాగలదని కూడా మనం విశ్వసిస్తున్నాము."

డెమొక్రటిక్ పార్టీ తరపున ప్రచారం చేయడానికి ఆయన ఈ వారాంతంలో అరు రాష్ట్రాలలో పర్యటిస్తారు.

తూర్పు పాక్ సరిహద్దు వివాదంపై చర్చలు

మంత్రుల స్థాయిని జరగాలని ఇండియా సూచించినట్టు పాకిస్తాన్ మంత్రి వెల్లడి

రావల్పిండి, అక్టోబర్ 15—

ఇండియా, తూర్పు పాకిస్తాన్‌ల మధ్య సరిహద్దు విషయమై ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించుకొనడానికి మంత్రుల స్థాయిని చర్చలు జరపాలని పాకిస్తాన్‌కు ఇండియా ప్రతిపాదించినట్టు పాకిస్తాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి శ్రీ వహీద్-ఉజ్-జమాన్ ఇక్కడ నిన్న చెప్పారు.

పాకిస్తాన్‌లో ఇండియన్ హైకమిషనర్ శ్రీ రాజేశ్వరదయాళ్ మొన్న కరాచీలో ఇండియా ప్రభుత్వం ప్రతిపాదనను పాకిస్తాన్‌కు అందజేసినట్టు ఆయన వెల్లడించారు.

సరిహద్దు వివాదాలపై చర్చలు జరపడానికి పాకిస్తాన్ ఎప్పుడూ సంసిద్ధతను చూపుతూనేవున్నదని, సరిహద్దు ప్రాంతాలలో ఉద్రిక్తతను తగ్గించడానికి ఉభయ దేశాలకు ఆమోదయోగ్యమైన చర్యలను నిర్ణయించడానికి పాకిస్తాన్ సర్వదా ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

తూర్పు పాకిస్తాన్ సరిహద్దు వివాదంపై మంత్రుల స్థాయిని చర్చలు జరపాలని ఇండియా ప్రతిపాదించిందన్న వార్తను మొన్న సాయంకాలం పాకిస్తాన్ విదేశాంగ శాఖ సన్నిహితవర్గాలు ఖండించాయి.

లోకంతీరు

"ఏంవిటోయ్ గిరాకీ ?"
"ఏం లేదు. ప్రమోషన్ వచ్చింది. టీ పార్టీ చేసుకుంటున్నాను"

వాతావరణం

మద్రాసు, అక్టోబర్ 15—రాగల 24 గంటలవరకు ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం సూచన : కోస్తా, రాయలసీమ ప్రాంతాలలోనూ, తెలంగాణాలో కొన్నిచోట్ల ఒక మోస్తరు వర్షం కాని, ఉరుములతో కూడిన జల్లులు కాని పడవచ్చు.

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు చిత్రం..
కులగోత్రాలు
కథ-దర్శకత్వం-K. ప్రత్యగాత్మ* సంయోగ.

1962 అక్టోబర్ 16 మంగళవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ తదియ
తదియ : ఉ॥ 7-25
నవమి : తె॥ 4-53
కృత్తిక : సా॥ 3-51
శేషవర్జ్యం : ఉ॥ 6-24 వరకు
* * *
1962 అక్టోబర్ 17 బుధవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ పంచమి
పంచమి : రా॥ 3-3
రోహిణి : పు॥ 2-19
వర్జ్యం : ఉ॥ 6-45 నుంచి 8-16 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

అనుచిత సూచన

ఆఫ్రికా, ఆసియా దేశాల మధ్య సమైక్యం పెంపొందవలసిందే! వీటిలో కొన్ని పాశ్చాత్య రాజ్యాల దాస్యం నుంచి, లేదా, వాటి ప్రాబల్యం నుంచి ఇటీవలనే విముక్తిని సంపాదించుకో గలిగాయి; మరికొన్ని నేటికి కూడా పాక్షిక తంత్ర్యంలోనే వున్నాయి. మొత్తంపై అన్నీ కూడా ఆర్థికంగా, పారిశ్రామికంగా ఎంతో వెనుకబడి వున్నాయి. ఒకే విధమైన సమస్యలను పెక్కింటిని సమానంగా యెదుర్కొంటున్న కారణాన ఈ దేశాల మధ్య సన్నిహితత్వం నెలకొనాలి, సహకారం పెరగాలి, సమైక్యభావం వేళ్లు తన్నాలి.

ఇది నిస్సందేహ విషయమైనా, రెండవ బాండుంగ్ మహాసభను జరపడమే ఈ లక్ష్యాన్ని సాధించడానికి మార్గమా? ఇది తప్ప మరి మార్గంలేదని ఇండొనీసియా ప్రెసిడెంట్ డాక్టర్ సుకర్ణో పరమ విశ్వాసం. కొంత కాలంగా ఆయన రెండవ బాండుంగ్ మహాసభ జరగాలని పదే పదే ప్రతిపాదిస్తున్నారు. ఈ విషయమై ఇతర ఆఫ్రో-ఆసియన్ నాయకులతో (ప్రత్యేకించి యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ శ్రీ నాసర్‌తో) చర్చలు కొనసాగిస్తున్నారు. జకార్తానుంచి నిన్న ఒక ప్రకటన చేస్తూ, ఇండొనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో మరొక బాండుంగ్ మహాసభను త్వరలో జరపాలని, ఇందు విషయమై ప్రాథమిక చర్చలు వెంటనే ప్రారంభం కావాలని ప్రతిపాదించారు.

మొదటి బాండుంగ్ మహాసభ ఘన విజయాలను సాధించగలిగినట్టు భ్రమపడుతున్నందువల్లనే రెండవ మహాసభ విషయమై డాక్టర్ సుకర్ణో ఇంతగా తాత్రయపడుతున్నట్టు అనుకోవలసి వస్తున్నది. మొదటి సభ నిరర్థకమైనదిగా పరిణమించినదని అనటోముగాని, దానివల్ల సిద్ధించిన సత్ఫ్రయోజనాలు బహు పరిమితం. ఆ పరిమిత ప్రయోజనాలలో సయితం అత్యధిక భాగాన్ని చైనా పొందింది. ఈ కారణాన రెండవ బాండుంగ్ సమావేశాన్ని జరిపించవలసిందిగా చైనాయే ఎక్కువగా డాక్టర్ సుకర్ణోను ప్రోద్బలపరుస్తుంటే, అందుకు ఆశ్చర్యపడనక్కరలేదు!

ఏమైనా, మరొక బాండుంగ్ సమావేశానికి తగు వాతావరణం ఈనాడు లేదు. ఇండియాపై ఒక వైపున చైనా, మరొక వైపున పాకిస్తాన్ కయ్యానికి కాలు దువ్వుతున్నాయి. ఎమెన్ వ్యవహారాలలో సౌదీ అరేబియా జోక్యం కలిగించుకొంటున్నది. యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, సిరియాల మధ్య కలతలు పొడసూపుతున్నాయి. కోంబే కారణంగా కాంగో సమస్య నేటికి కూడా విషమంగానే వున్నది. ఇట్టి వాతావరణంలో మరొక బాండుంగ్ సమావేశం జరపడంవల్ల ఏమైనా ప్రయోజనం వుంటుందా? ఆఫ్రో-ఆసియన్ దేశాల మధ్య సామరస్యం లేదనే విషయాన్ని లోకానికి చాటడానికే బహుశా అది విశేషంగా తోడ్పడదా?

పైగా, ఈ మధ్యనే ఆసియా క్రీడోత్సవాల సందర్భంలో జరిగిన అవకతవకల తర్వాత ఇండొనీసియా నాయకులు మరొక బాండుంగ్ సమావేశం ప్రతిపాదనను ఇంత త్వరలో చేయడం చిత్రంగానే వున్నది. క్రీడోత్సవాలలో రాజకీయాలకు స్థానమివ్వరాదనే ఉత్తమ సంప్రదాయాన్ని త్రోసిపుచ్చి, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను సంతృప్తి పరచడానికి ఇజ్రాయల్ ప్రతినిధులు, పెకింగ్ ప్రభుత్వాన్ని సంతోషపెట్టడానికి తైవాన్ క్రీడాకారులు జకార్తాకు చేరడానికి వీలులేకుండా ఇండోనీసియా ప్రతిబంధకాలను కల్పించింది. ఈ చర్య దుష్ఫలితాలను మేము ప్రత్యేకించి ఇక్కడ వివరించ నక్కరలేదు గాని, రెండవ బాండుంగ్ మహాసభను ఇప్పటిలో జరిపితే, మరింత శోచనీయ పరిణామాలు తప్పవని స్పష్టంగా చెప్పక తప్పదు.

విద్యుచ్ఛక్తి సరఫరా అభివృద్ధి పథకాలు

రచనకై ప్రత్యేకంగా ప్రణాళికా బృందాన్ని ఏర్పాటుచేసినట్టు మంత్రి అలగేశన్ వెల్లడి

బొంబాయి, అక్టోబర్ 15—

కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ నేడిక్కడ మాట్లాడుతూ, 1976 సంవత్సరం వరకు విద్యుచ్ఛక్తి సరఫరా అభివృద్ధి పథకాలను రూపొందించడానికి, ముఖ్యంగా నాలుగవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి పథకాలు తయారుచేయడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికా బృందాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు.

భారతీయ విద్యుచ్ఛక్తి సంస్థల సమాఖ్య ఏర్పాటు చేసిన "లైసెన్సుదారుల" మహాసభకు ఆయన ప్రారంభోత్సవం చేస్తూ భావి ప్రణాళికలకు చెందిన కార్యక్రమాలు రూపొందించే టప్పుడు ప్రయివేటు రంగం అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకొనడం జరుగుతుందని అన్నారు.

గత పది సంవత్సరాలుగా విద్యుచ్ఛక్తి సరఫరా అభివృద్ధిలో మనం సాధించిన విజయం ప్రముఖమైనదని ఆయన అన్నారు.

మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, కర్మాగారాల ఉత్పత్తి శక్తి 23 లక్షల కిలోవాట్లుకాగా, రెండవ పంచవర్ష ప్రణాళిక అంతానికి ఇది 57 లక్షల కిలోవాట్లకు పెరిగిందని ఆయన తెలియజేశారు. మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి ప్రస్తుతం నిర్మాణంలోవున్నవి, పనిచేస్తున్న కర్మాగారాలతో కలిపి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 134 లక్షల కిలోవాట్లకు చేరగలదని భావించబడుతున్నదని ఆయన తెలిపారు.

మూడవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి అభివృద్ధి పథకాలకు సుమారు 1089 కోట్లు కేటాయింపు జరిగింది. దీనిలో 1039 కోట్లు ప్రభుత్వ రంగానికి, మిగిలినది ప్రయివేటు రంగానికి ప్రత్యేకించారని శ్రీ అలగేశన్ వివరించారు.

తిరువనంతపురానికి పదిమైళ్ళ దూరంలో వున్న వాలర్ల గ్రామం విజింజంలో బలమైన పోలీసుదళాన్ని ఏర్పాటుచేసినట్టు వార్త.

రుమేనియా అధ్యక్షుని బృందం బెంగుళూరు రాక

విమానాశ్రయంలో ముఖ్యమంత్రి ప్రభృతుల ఘనస్వాగతం

బెంగుళూరు, అక్టోబర్ 15—రుమేనియా అధ్యక్షుడు శ్రీ జి. జి. డెజ్, ఆయన బృందం నిన్న సాయంత్రం బొంబాయి నుంచి ఇక్కడకు వచ్చింది.

శ్రీ డెజ్ వెంట, రుమేనియా ప్రధాని శ్రీ మూరర్ కూడా వున్నారు.

వీరు నగరంలో రెండు రోజులపాటు వుంటారు.

విమానాశ్రయంలో శ్రీ డెజ్ బృందానికి మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప, మంత్రివర్గ సభ్యులు, బెంగుళూరు మేయరు శ్రీ పి. ఎస్ కృష్ణయ్యర్, తదితర అధికార అనధికారులు స్వాగత మిచ్చారు.

విమానంనుంచి దిగగానే శ్రీ డెజ్ భారత విమానదళం చేసిన వందనం స్వీకరించారు. అనంతరం ఆయనను టావులేని కారులో విడిదిచేసే భవనాని తీసుకుని వెళ్ళారు. అతిథుల గౌరవార్థం మైసూరు ప్రభుత్వం నిన్న రాత్రి విందు ఏర్పాటు చేసింది.

ఆంధ్ర పేపర్ మిల్లు కార్మికులకు బోనస్

మరొక ఆరువేలు చెల్లించడానికి మేనేజ్‌మెంట్ అంగీకారం

హైదరాబాద్, అక్టోబర్ 16— ఆంధ్ర పేపర్ మిల్సులో పనిచేసే కార్మికులకు 1961 సంవత్సరం బోనస్‌లో బకాయి వున్న మొత్తం క్రింద ఆరువేల రూపాయలు అదనంగా చెల్లించడానికి మేనేజ్‌మెంట్ అంగీకరించింది.

ఈనెల 12 వ తేదీన లేబర్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన వాణిజ్య, పరిశ్రమలశాఖ ప్రతినిధులు, పైనంస్థ కార్మిక ప్రతినిధుల సంయుక్త సమావేశంలో ఈ నిర్ణయం తీసికొనబడింది.

భారత జాతీయ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రప్రదేశ్‌శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాథరావు ఈసంయుక్త సమావేశంలో తీసికొన్న నిర్ణయాలను గురించి వివరిస్తూ, 1961 సంవత్సరంలో సమ్మెకాలంలో పనిచేసిన కార్మికులకు "ఓవర్‌టైమ్" ఇవ్వాలన్న కోర్కెను పరిశీలించడం జరుగుతుందని ఈ విషయంలో తగువిధంగా నిర్ణయించడం జరుగుతుందని చెప్పారు.

ఆంధ్ర పేపర్ మిల్స్‌లో విడివకుండా పనిచేస్తున్న కాంట్రాక్టిక (క్యాజువల్) పనివారికి కూడా, బాయపు పనివారికి చెల్లించే వేతనాలు ఇవ్వాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

కార్మికులందరికి వేతనంలో ఆయ రూపాయలు అదనంగా పెంచాలన్న లేబర్ కమిషనర్ శ్రీ రామిరెడ్డి సూచనపై, ఈ విషయంలో ప్రభుత్వం అనుమతి పొందడానికి ప్రయత్నిస్తామని మేనేజ్‌మెంట్ ప్రతినిధులు లేబర్ కమిషనర్‌కు హామీ ఇచ్చారు.

హంగేరియన్ విదేశాంగ మంత్రి

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘంనుంచి బహిష్కరణ

బుడాపెస్ట్, అక్టోబర్ 15—హంగేరియన్ విదేశాంగ మంత్రి, అధ్యక్షసమితి ఉపాధ్యక్షుడు అయిన శ్రీ గార్జి మరోసన్‌ను కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘంనుంచి బహిష్కరించినట్టు హంగేరియన్ వార్తాసంస్థ ఎం. టి. ఐ, నేడు ప్రకటించింది.

గత సెప్టెంబర్ నెలలో శ్రీ మరోసన్ పార్టీ వ్యతిరేక విచిషన్‌ను నడపిన ఫలితంగా కేంద్ర సంఘం ఈ తర్యను తీసుకొన్నదట.

అయితే శ్రీ మరోసన్ బహిష్కరణ ఇక్కడ రాజకీయ పరిశీలకులకు ఆమోదాన్ని కలిగించింది.

సరిహద్దులను పరిరక్షిస్తున్న సైనికులకు అండదండలు

కానుకలు పంపడానికి ఢిల్లీ పౌరుల నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 15— భారత సరిహద్దులను పరిరక్షిస్తున్న సైనికులకు దీపావళి సందర్భంగా మిఠాయిలు పంపడానికి నిన్న ఇక్కడ జరిగిన పుర ప్రముఖుల సమావేశం నిశ్చయించింది.

దాదాపు అన్ని రాజకీయ, సాంఘిక, వాణిజ్య సంస్థల ప్రతినిధులు హాజరైన ఈ సమావేశానికి ఢిల్లీ మేయర్ శ్రీ నూర్ - ఉన్ - దిన్ అహ్మద్ అధ్యక్షత వహించారు.

నిధులను వసూలు చేయడానికి ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారుకూడా. సరిహద్దులలోని భారత సైనికులకు మిఠాయిలను పంపే నిమిత్తం వారు రక్షణ మంత్రిత్వ శాఖాధికారులకు నిధులను సమర్పిస్తారు.

ఈశాన్య సరిహద్దులో చైనీస్ దుర్రాక్రమణదారులతో పోరాడుతున్న భారత సైనికులకు కానుకలు అందజేయడానికి నిన్న ఎర్నాకుళంలో సమావేశమైన కేరళ ప్రదేశ్ యువజన కాంగ్రెసు కార్యవర్గం నిశ్చయించింది.

సరిహద్దులను పరిరక్షిస్తున్న భారత సైనికులకు తమ సహాయ సానుభూతులను, సమైక్యభావాన్ని వ్యక్త పరచడానికి ఈ నిర్ణయాన్ని తీసికొన్నట్టు యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. సి. జార్జి తెలియజేశారు.

ఎమెన్ సంక్షోభం:

సౌదా, మారిబ్ పట్టణాలు విప్లవ ప్రభుత్వ సేనల కైవసం—సలాల్ ప్రకటన

కయిరో, అక్టోబర్ 16—

లిబ్రహసన్ సేనల ఆధీనంలో వున్న సౌదా, మారిబ్ పట్టణాలకు విప్లవ ప్రభుత్వ సేనలు విముక్తి కలిగించాయని ఎమెన్ ప్రెసిడెంట్ అబ్దుల్లా సలాల్ నిన్న సానాలో ఒక బహిరంగసభలో ప్రకటించారు.

విప్లవ ప్రభుత్వ సేనలు సౌదా, మారిబ్ పట్టణాలను ఆక్రమించుకొని సౌదీ అరేబియా, జోర్డానియన్ ఏజెంట్లను తుదిచిపెట్టినవని ప్రెసిడెంట్ సలాల్ చెప్పినట్టు కయిరో రేడియో తెలియజేసింది.

తమప్రభుత్వాన్ని ఇప్పటికి 20 దేశాలు గుర్తించినవని ఆయన వెల్లడించారు. అవినీతి కార్యకలాపాలు పాల్పడిన రాజరికానికి స్వస్తి చెప్పామని ఆయన తెలియజేశారు.

అరబ్ జాతికి, మానవాళికి కళంకమైన పరిపాలనను తుదముట్టించడమే తమ విప్లవం ప్రధాన లక్ష్యమని, ఆప్రభుత్వాన్ని తిరిగి నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నవారు భగవంతునికి, మానవాళికి తీరని అపచారం చేస్తున్నట్టు కాగలదని ఆయన ఉద్ఘాటించారు.

"మాసోదర దేశమైన అరబ్ రిపబ్లిక్‌తో మేము సహకరించతలపోతున్నాము. సౌదీ అరేబియా జోర్డాన్ దేశాలనుంచి కూడా సహాయం స్వీకరించడానికి మేము సిద్ధంగా వున్నాము. అయితే ఆదేశాల విద్రోహ చర్యలమూలాతం మేము ప్రతిఘటిస్తాము అని ప్రెసిడెంట్ సలాల్ నొక్కి చెప్పారు.

సౌదీ రాజుకు సానా రేడియో హెచ్చరిక

సౌదీ రాజు తన విద్రోహ చర్యలను కొనసాగిస్తే ఎమెన్ విప్లవ ప్రభుత్వం సౌదీ రాజు భవనాన్ని ధ్వంసం చేయగలదని సానా రేడియో హెచ్చరించింది.

ఎమెన్ ఉత్తర సరిహద్దులనుంచి తొలగింపబడిన వారికి సౌదీ రాజు ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఆర్థిక సహాయం చేస్తున్నాడని ఆ రేడియో విమర్శించింది.

విప్లవ ప్రభుత్వానికి సిరియా సహాయం

ఎమెన్ కొత్త ప్రభుత్వం కోరితే దానికి సిరియా ఆర్థిక, సాంకేతిక విద్యా సహాయం చేయగలదని సిరియా ప్రధాని కాలెద్ ఎల్ అజమ్ ఒక ప్రకటన చేశారని డమాస్కస్ రేడియో మొన్న తెలియజేసింది.

ఎమెన్ విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించినందుకు రిపబ్లిక్ విదేశాంగ మంత్రి సమితిలోని సిరియా ప్రతినిధికి కృతజ్ఞత తెలియజేశారని రేడియో పేర్కొన్నది.

ఎమెన్ ఈశాన్య సరిహద్దులలో మిగిలి వున్న దురాక్రమణ దారులను ఎమెన్ సేనలు విమానాల ధ్వంసం చేసినవని అల్ అహ్రాం పత్రిక మొన్న పేర్కొన్నది.

వారు పెద్ద ఎత్తున ఆయుధాలను, ఆయుధసామగ్రిని వదలి పారిపోయారని ఆ పత్రిక తెలియజేసింది.

యుద్ధ కార్యకలాపాలలో పాల్గొనడానికి అమ్మానీనుంచి బ్రిటిష్ జెట్ విమానాలు సౌదీ అరేబియా వస్తున్నవని ఆ పత్రిక ఆరోపించింది.

ఇది ఇలా వుండగా గుర్తుతెలియని విమానాలు సౌదీ అరేబియా గగనపరిధిని అతిక్రమిస్తున్నవని. ఇకముందు అటువంటి అతిక్రమణలు జరిగితే వాటిని నిరోధించడానికి తగు చర్యలు తీసుకోగలమని సౌదీ అరేబియా హెచ్చరించింది.

రాజే కొండలలో రిపబ్లికన్‌కోట హసన్ సేనల స్వాధీనం

రాజే కొండలలో విప్లవ ప్రభుత్వం కోట ఒకటి లిబ్రహసన్‌ను బలపరుస్తున్న కొండజాతులవారిస్వాధీన మైనదని తమకు వార్తలు చేరినట్టు అమ్మాన్ రేడియో నిన్న రాత్రి ప్రసారం చేసింది.

కొండజాతులవారు ప్రస్తుతం ముక్రా, ముషాయీషాలపై పురోగమిస్తున్నారనికూడ అమ్మాన్ రేడియో వెల్లడించింది.

మంగళగిరిలో వస్త్ర పరిశ్రమ సాంకేతిక కళాశాల ఏర్పాటు

ఆంధ్ర చేనేత సహకార సంఘం సూచనకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అంగీకారం

విజయవాడ, అక్టోబర్ 15—

మంగళగిరిలో వస్త్ర పరిశ్రమ సాంకేతిక కళాశాలను నెలకొల్పాలని ఆంధ్ర చేనేత సహకార సంఘం చేసిన ప్రతిపాదనతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని నిన్న తమను కలుసుకొన్న ఆంధ్రచేనేత కాంగ్రెస్ ప్రతినిధివర్గానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవరెడ్డి తెలియజేశారు.

నిన్న హైదరాబాదులో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారలను ఆంధ్రచేనేత కాంగ్రెసు ప్రతినిధివర్గం కలుసుకొని, వచ్చే సంవత్సరంలో మంగళగిరిలో వస్త్రపరిశ్రమ సాంకేతిక కళాశాలను నెలకొల్పవలసిందని అభ్యర్థించారు.

ఈ కళాశాల స్థాపనకు ఆంధ్ర చేనేత సహకార సంఘం మంగళగిరిలో తమకుగల 13 యకరాల స్థలాన్ని అందులోని కట్టడాలను నూలు అడ్డకం, చేనేత బట్టలను చలువ చేసి మనువు చేయడానికి, చేనేత పరిశ్రమాభివృద్ధికై కొనసాగించబడుతున్న పరిశోధన కోసం మర్చాలు చేసిన యంత్రాలను, పరికరాలను, ప్రభుత్వానికి స్వాధీన పరచడానికి అంగీకరించింది. వాటి విలువ 9 లక్షల రూపాయలు. అందుకు తోడుగా ఆంధ్ర చేనేత సహకార సంఘం, గుంతకల్లు సహకార నూలుమిల్లు కలిసి రెండు లక్షల రూపాయల విరాళాన్ని ఇవ్వడానికి కూడా అంగీకరించినవి.

ఆంధ్రప్రదేశ్‌లో యిప్పటికి స్థాపించబడిన మరకదుళ్ళ సంఖ్య రెండు లక్షలు ఈ సంవత్సరంలో అదనంగా రెండు లక్షల 25వేల మరకదుళ్ళకు లైసెన్సులు మంజూరు చేయబడ్డాయి. మరకదుదుకు రూపాయి చొప్పున కనీసం నాల్గయిదు లక్షల రూపాయల విరాళాన్ని నూలుమిల్లులనుంచి వసూలు చేయడంలో యిబ్బంది ఉండదు.

తెలంగాణా చేనేత సహకార సంఘాలు కూడా తమశక్తి కొలది విరాళాలివ్వగలవు

చేనేత, నూలు అడ్డకం అట్టం అడ్డం నూలు ఉత్పత్తి పరిశ్రమలలో సర్టిఫికేటు, డిప్లమా, డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టడానికి వస్త్ర పరిశ్రమ సాంకేతిక కళాశాలను నెలకొల్పాలన్న ప్రతిపాదన చేయబడింది.

ఈ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు ప్రగడ కోటయ్య, దామర్ల రామాకాంతారావు, కాశిన బసవరాజు, తిరువీధుల రామకృష్ణయ్య, ఆక్కల కోటయ్య, సంపా నారాయణప్ప, బంకా వెంకటసుబ్బయ్య, నంద అచ్యుతరామయ్య, బిట్రా రాఘవయ్య మొదలగు చేనేత కాంగ్రెస్ ప్రముఖులు వున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో వస్త్ర పరిశ్రమ సాంకేతిక కళాశాల లేని కారణంగా, మనకు కావలసిన సాంకేతిక నిపుణులను, చివరకు నూలుమిల్లులలో పనిచేయవలసిన "స్కిల్డు" "సెమిస్కిల్డు" కార్మికులను కూడా పరాయి ప్రాంతాల నుంచి దిగుమతి చేసికొనవలసి వస్తున్నది. క్రొత్తగా ప్రయివేటు, సహకార రంగాలలో తీర్చబడనున్న 20 మిల్లులకు కావలసిన సాంకేతిక నిపుణులు, అనుభవం గలిగిన కార్మికులు లభించడం కూడా కష్టం. మిగిలిన అన్ని రాష్ట్రాలు వస్త్ర పరిశ్రమ సాంకేతిక కళాశాలలను నెలకొల్పి యెంతో అభివృద్ధి సాధించాయి. ఆంధ్రప్రదేశ్ కూడిన వస్త్ర ఒప్పందం బిల్లును పార్లమెంట్ ఆమోదించిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ప్రభుత్వ విధానాలతో సమిత్తం లేకుండా ఆసియా, ఆఫ్రికా దేశాల సమైక్యంకోసం కృషి చేయడం తమ విదేశాంగ విధానంలో ఒక భాగమని డాక్టర్ సుబాంద్రియో ఉద్ఘాటించారు.

అన్ని దేశాలలోను, ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా దేశాలతో స్నేహ సంబంధాలు నెరపాలని తాము వాంఛిస్తున్నామని ఆయన తెలియజేశారు.

శ్రీ విజయభాస్కరరెడ్డి రాజీనామా సమస్య

పి.సి.సి. వైఖరి సరైనదికాదని శ్రీ సంజీవయ్య ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 15—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నేడు ఇక్కడ వచ్చారు. ఆయన ఇక్కడ రెండు రోజులు వుంటారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి పదవినుంచి శ్రీ విజయభాస్కరరెడ్డిని వెంటనే తొలగించవలసిందిగా పి. సి. సి. అధ్యక్షునికి ఏ. ఐ. సి. సి. ఆదేశించిందని ఆయన ప్రస్తావించారు.

ఈ విషయంలో పి. సి. సి. వాదం సరైనది కాదని ఆయన అన్నారు.

ఎక్సయిజ్ శాఖా మంత్రి శ్రీ ఎం. ఆర్. ఆప్పారావు కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షపదవిని కొనసాగించడానికి వీలులేదని కూడా ఆయన అన్నారు.

శ్రీ పళ్ళంరాజుగారి ఆకస్మికమైన వల్లి మంత్రి వర్గంలో ఏర్పడిన ఖాళీని భర్తీ చేసే విషయమై కాంగ్రెసు హైకమాండు ఇంతవరకు ఎట్టి అభ్యర్థన చేరలేదనికూడా ఆయన తెలిపారు.

రాష్ట్ర కార్మిక సంఘం

హైదరాబాద్, అక్టోబర్ 15—ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్‌ను రాష్ట్ర కార్మిక సలహా సంఘంలో సభ్యునిగా నియమిస్తూ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

భూమి శిస్తు నిబంధనల ముసాయిదా

ఇంకా రెవిన్యూబోర్డు పరిశీలనలోనే వున్నట్టు లా కమిషన్ ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 15—రెవిన్యూ బోర్డుచే భూమిశిస్తు నిబంధనల ముసాయిదా తయారీపూర్తి కావచ్చినదని, భూమి నిబంధనావళి కూడాచివరి దశలోవున్నదని, పోలీసు నిబంధనావళితోపాటు వాటిని తయారు చేయవలసిందిగా కోరిన లా కమిషన్‌కు ఈ నిబంధనల ముసాయిదాలు త్వరలో సమర్పించబడగలవని ఒక ఇంగ్లీషు దినపత్రికలో ఇటీవల ప్రకటింపబడిన వార్త సరియైనదికాదని లా కమిషన్ ఇక్కడొక ప్రకటన చేసింది.

భూమి శిస్తు నిబంధనావళి ముసాయిదాను లా కమిషన్ తయారుచేసి 1962 జనవరి నెలలో, తన అభిప్రాయాలు తెలుపవలసిందిగా రెవిన్యూబోర్డుకుపంపిందని, రెవిన్యూ బోర్డు ఇంకా తన అభిప్రాయాలు తెలుపలేదని, రెవిన్యూబోర్డు తన అభిప్రాయాలు ప్రకటించిన అనంతరం వాటిని పరిశీలించి, ఈ ముసాయిదా నియమావళికి మెరుగులు దిద్ది తన నివేదికతోపాటు, ప్రభుత్వానికి సమర్పణ జరుగుందని లా కమిషన్ వివరించింది.

భూమి నిబంధనావళిని లా కమిషన్ ప్రభుత్వానికి తన నివేదికతో, లోగడనే పంపివేసినందని, పోలీసు నియమావళిపై ఒక సమగ్ర బిల్లును లా కమిషన్ రూపొందిస్తున్నదని ఈ కమిషన్ వివరించింది.

కాంగో సమస్యపై స్టీవెన్సన్‌తో కెనెడీ చర్చలు

న్యూయార్క్, అక్టోబర్ 15 — ప్రెసిడెంట్ కెనెడీ నిన్న రాత్రి ఇక్కడ కాంగో, తదితర సమస్యలను గురించి సమితిలోని అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్‌తో చర్చించారు.

సమావేశానంతరం స్టీవెన్సన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కాంగో సమస్య ఏదో ఒక విధంగా పరిష్కారం కాగలదని తాము ఆశిస్తున్నామని అన్నారు.

"రెండవ బాండుంగ్ మహాసభ జరగాలి"

ఆసియా, ఆఫ్రికా దేశాల సమైక్యానికి అది అవసరమని సుబాంద్రియో ప్రకటన

జకార్తా, అక్టోబర్ 15—

ఆఫ్రికా, ఆసియా దేశాలమధ్య సమైక్యాన్ని పెంపొందించడానికి అనుసరించదగు సూత్రాలను గురించి చర్చించడానికి త్వరలో రెండవ బాండుంగ్ మహాసభ జరగాలని ఇండొనీసియా కోరుతున్నదని విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో మొన్న ఇక్కడ చెప్పారు

ఇండొనీసియా, జపాన్‌ల మధ్య ఇటీవల కుదిరిన వస్త్ర ఒప్పందం బిల్లును పార్లమెంట్ ఆమోదించిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ప్రభుత్వ విధానాలతో సమిత్తం లేకుండా ఆసియా, ఆఫ్రికా దేశాల సమైక్యంకోసం కృషి చేయడం తమ విదేశాంగ విధానంలో ఒక భాగమని డాక్టర్ సుబాంద్రియో ఉద్ఘాటించారు.

ఆసియా, ఆఫ్రికా రాజ్యాల రెండవ మహాసభను ఏర్పాటు చేయడానికి ఇండొనీసియా ప్రస్తుతం ప్రయత్నిస్తున్నది. ఆఫ్రో-ఆసియా రాజ్యాల మొదటి మహాసభ 1955లో బాండుంగ్‌లో జరిగింది. రెండవ మహాసభ జరపడాన్ని గురించి చర్చించే నిమిత్తం వచ్చే డిసెంబర్‌లో జకార్తాలోకాని బాండుంగ్‌లోకాని ప్రాథమిక సమావేశం కావాలని ఇండొనీసియా వాంఛిస్తున్నది.

1963 లో ఆఫ్రో-ఆసియా రాజ్యాల విస్తృత సమావేశం బాండుంగ్‌లో జరగాలని ఇండొనీసియా వాంఛిస్తున్నది.

ఆసియా, ఆఫ్రికా రాజ్యాల రెండవ మహాసభను ఏర్పాటు చేయడానికి ఇండొనీసియా ప్రస్తుతం ప్రయత్నిస్తున్నది. ఆఫ్రో-ఆసియా రాజ్యాల మొదటి మహాసభ 1955లో బాండుంగ్‌లో జరిగింది. రెండవ మహాసభ జరపడాన్ని గురించి చర్చించే నిమిత్తం వచ్చే డిసెంబర్‌లో జకార్తాలోకాని బాండుంగ్‌లో కాని ప్రాథమిక సమావేశం కావాలని ఇండొనీసియా వాంఛిస్తున్నది.

అంధ్ర యూనివర్శిటీ

బి. టెక్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, అక్టోబర్ 15—1962 సెప్టెంబరులో జరిగిన బి. టెక్ (కెమికల్ ఇంజినీరింగ్) పరీక్షలో దిగువ రిజిస్టర్ నెంబర్లగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారని ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు.

పార్ట్ II (ఎ)

పూర్తి పరీక్ష : 208 209.

అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్ : 210 211 213.

కెమికల్ టెక్నాలజీలో : లేదు.

కెమికల్ ఇంజినీరింగులో : 210 211 213 214 215.

ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు : 212.

టీకా-టిప్పణి

ఆయుర్వేద కళాశాల

హైదరాబాదులోని ఆయుర్వేద కళాశాల విద్యార్థుల కోర్కెల విషయమై రాష్ట్ర ప్రభుత్వం కొంత ఆలస్యంగానైనా ఒక ప్రకటన చేసింది. విద్యార్థుల కోర్కెలలో కొన్నిటి విషయమై తాను తర్యలు తీసుకొనగలనని ప్రకటించింది. ముఖ్యంగా ఆయుర్వేదం, యునానీ కోర్సులను అయిదేళ్ళనుంచి నాలుగుసంవత్సరాలకు తగ్గించడానికి అర్థసంవత్సరంపాటు హౌస్ సర్జనుగా పని చేయాలన్న నిబంధనను సడలించడానికి అంగీకరించింది.

ఉత్తీర్ణులైన వారికి పరిగణన, ఉద్యోగ సౌకర్యాలను కల్పించడానికికూడా ప్రభుత్వం సన్నాహించింది కనుక విద్యార్థుల కోర్కెలలో ప్రధాన మైనవాటిని ప్రభుత్వం అంగీకరించినట్టే ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికేట్‌లను ఇవ్వడానికి, ఉద్యోగాలను చూపించడానికి ప్రభుత్వం నిర్ణయించడంవల్ల విద్యార్థులు తాము చదివిన చదువు వృథా అవుతుందని ఇక ఆందోళన చెందనవసరం లేదు.

నిరాహారదీక్ష వహించిన వారిలో కొందరి పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్టు తెలుస్తున్నది. కనుక, ప్రభుత్వప్రకటన సమయం మించిపోకుండానే జరిగింది. ఈస్థితిలో విద్యార్థులు నిరాహారదీక్షను, సమ్మెను విరమించడం అవసరం.

★

కల్తీ మందులు

శతకోటి దరిద్రుడికి అనంతకోటి ఉపాయాలని ఒక సామెత. కాని, శతకోటి ధనవంతులు కూడా అనంతకోటి ఉపాయాలతో ధనార్జన చేయడం విరివిగా జరుగుతున్నది. తినే తిండిలో కల్తీ, కొనే మందులలో కల్తీ - అన్నటా కల్తీ, కల్తీ.

కల్తీ మందులను మార్కెట్‌లో పెట్టడం పాశ్చాత్య దేశాలలో కూడా వున్నమాట నిజమేగాని, మనదేశంలో ఇది యిటీవల మరింత ఎక్కువై పోయింది.

ఆంధ్రజ్యోతి వనితలోకము

ప్రతి మంగళవారం ప్రచురణ

ఒకనాడు గాంధీజీ బహూకరించిన రాట్నం

బెజవాడ కాపురస్తురాలును, సుప్రసిద్ధ విదుషీమణియును, ప్రజాసేవకురాలును యశఃకాయయును గల శ్రీమతి బొడ్డపాటి సీతాబాయమ్మగారికి గాంధీ మహాత్ముడు అహమదాబాదులో సబర్మతీ సత్యాగ్రహాశ్రమమునందు 18-3-1928 తేదీ ఆదివారము నాడు తాను స్వయముగ ననుదినము నూలు వడకు రాట్నమును తన దివ్య హస్తములతో నిచ్చి ఆశీర్వదించెను.



శ్రీ దిగవల్లి వేంకట్ శివరావు

అప్పటినుండి సీతాబాయమ్మగారు 20-5-1948 తేదీన స్వర్గస్థురాలగువరకు ధాని పైన నూలు వడకుచుండుటయేగాక అనేకరీతుల ప్రజాసేవ చేయు మహాత్ముని వలన పొందిన దీక్షను స్థాళకమును గావించి ధన్యురాలైనారు.

సీతాబాయమ్మగారి అసలు పేరు సీతాసుందరి. ఆమె కాకినాడ కాపురస్తులగు శ్రీ దిగవల్లి వెంకట రత్నము పంతులుగారి వ్యక్తీయ పుత్రిక. ఆమె 24-10-1895 వ తేదీన జన్మించెను. ఆమెను 1907లో కృష్ణాజిల్లా కాపురస్తులై అప్పుడు మైసూరులో టెలిగ్రాఫ్ మాస్టరుగా నుండిన శ్రీ బొడ్డపాటి పూర్ణయ్య పంతులు గారికి యిచ్చి వివాహము చేసిరి. ఆయన భారత దేశమునందనేక నగరములందు పనిచేసి 1928 లో, అహమదాబాదులో టెలిగ్రాఫ్ సూపరింటెండెంటుగా పని చేయుచు ఆ సంవత్సరము ఏప్రిల్ నెలలో సుపకార వేతనము పొందిరి.

సీతాబాయమ్మగారు చిన్నప్పుడు చదివిన తమకు వాల్లా కొలదిపాటిది. అయితే ఆమె వివాహమయిన పిమ్మట భర్తతో ననేక పట్టణములందు కాపురం చేయుచు అక్కడి దేశాచారాలను చూచుట వలన గొప్ప లోకజ్ఞానమును, వివిధ భాషలను మాట్లాడు శక్తియును సంపాదించుటయే గాక, తన తీరిక వేళలందు ఆంధ్ర మహాభాగవతమును, వీరేశలింగంగారి గ్రంథములను, చిలకమర్తి లక్ష్మీనరసింహ కవిగారి గ్రంథములను, ఆ కాలమున విజ్ఞాన చంద్రికా మండలి వారును, ఆంధ్రప్రచారిణీ సంఘమువారును ప్రకటించిన గ్రంథములను, ఆంధ్రవారపత్రికలను, ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలను శ్రద్ధగా చదువుచు గొప్ప భాషాజ్ఞానమును విజ్ఞానమును సంపాదించిరి. ఆమె ఆసక్తము, శిక్షణము, మళయాళము, మహారాష్ట్రము, హిందీ లోనగు భాషలు అనర్గళముగా మాటలాడుటయేగాక, ఇంగ్లీషును చదువుట వ్రాయుటయు నేర్చుకొనెను.

ఆమెకు సాహిత్యము నందే గాక సంగీతమునందును, వంట మొదలగు ఇంటి పనులందును, కుట్టుపని, అల్లికపని, శిశుపోషణము, రోగి శుశ్రూష మొదలగు పనులందును గొప్ప ప్రావీణ్యముండెను ఆమెకు మంచి జ్ఞాపకశక్తియు, విశదమైన బుద్ధిబలము నుండినందువలన నే విద్యనైనను అతి సులభముగ నేర్చగలుగుచుండెను.

భాషా వైదుష్యం

తరువాత ఆమె బెజవాడలోను, ఆంధ్రదేశములోని వివిధ ప్రాంతములందు సాగిన ఉపన్యాసములను భారతి, ఆంధ్రపత్రిక మొదలగు పత్రికలందామె వ్రాసిన వ్యాసములను విన్నవారికి, చదివినవారికి ఆమె ప్రతిభ ఆశ్చర్యము కలిగించుచుండెను. ఆమె నెఱిగిన పండితులును ఆమె యందు సరస్వతీ ప్రాయము కలిగియుండిరి. 15-11-48 తేదీన శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు నాకు వ్రాయుచు "ఈమధ్య మీ అక్కగారు తన స్వీయచరిత్రను వ్రాయదలచుకొన్నట్లు నాకు వ్రాసినారు. ఆమె దానిని వ్రాసినదా?" అని ప్రశ్నించిరి. ఆమె తన స్వీయ చరిత్రను వ్రాసినదిగాని దురదృష్టవశమున ఇంతవరకు నది ప్రకటింపబడలేదు.

1921 లో గాంధిమహాత్ముడు బెజవాడకు వచ్చినప్పుడు జరిగిన స్త్రీల సభలో ఆయన దర్శనము చేయు భాగ్యము మామెకు కలిగెను. ఆయన యుపన్యాసములను వినినప్పటి నుండియు తనకు చేతనైనంత నరీతిగా ప్రజాసేవ చేయవలయునన్న కోరిక యామెకు కలిగెను. కాని ఆమె భర్తగారు ప్రభుత్వోద్యోగి అగుట వలనను, ఆయన ఒకచోట నుండక, వివిధ ప్రాంతములందు పనిచేయుచుండుట వలనను ఆమెకు తగిన అవకాశము లభింపలేదు. పై చెప్పినరీతిగ ఆయన 1928 లో నుపకార వేతనమును పొంది బెజవాడకు వచ్చి స్థిర నివాసము నేర్పరచికొనిన పిమ్మట నా యవకాశ మామెకు లభించెను.

ప్రజాసేవ

అప్పటి నుండి ఆమె అనేక మహిళా సంఘములందును ప్రజా సంస్థలందును సభ్యురాలై అనేక విధములుగా ప్రజాసేవ చేయసాగెను. ఆమె మహిళాసంక్షేమ ఆరోగ్యశిశు సంరక్షణ కార్యక్రమములందు గ్రంథాలయోద్యమమునందు చాల కష్టపడి పనిచేయుచుండెను. ఆ కాలమున బెజవాడలో స్త్రీల క్లబ్‌లో మహిళాసంఘమునందామె ప్రముఖురాలుగ నుండి, మునిసిపాలిటీవారి సహాయముతో ప్రసూతి శిశుసంరక్షణ కేంద్రము నడపుచుండెను. బీదవారి శిశువులకు ఉచితముగా పాలుపోయుటలోను, వారి పిల్లలకు తలలంటి ఒట్టలనిచ్చి ఆదరించుటలోను ఆమె స్వయముగ పనిచేయుట చూచి చాలమంది ఆశ్చర్యపడుచుండిరి. డాక్టర్ దిగవల్లి సుబ్బారావుగారు హెల్తాఫీసరుగా నుండగా నీమె బెజవాడలో హెల్తు అండ్ బేబీ వీక్ అనబడు ఆరోగ్య శిశు వారోత్సవములను జయప్రదముగా నిర్వహించెను. బెజవాడ మహిళా సంఘమునందే గాక అఖిలభారత సంఘ కార్యక్రమమునందు కూడ ఆంధ్ర మహిళా ప్రతినిధిగా, కలకత్తా మొదలగు పట్టణములకు పోయి పాల్గొనెను.

1921 లో గాంధిమహాత్ముడు బెజవాడకు వచ్చినప్పుడు జరిగిన స్త్రీల సభలో ఆయన దర్శనము చేయు భాగ్యము మామెకు కలిగెను. ఆ యనపన్యాసములను వినినప్పటి నుండియు తనకు చేతనైనంత నరీతిగా ప్రజాసేవ చేయవలయునన్న కోరిక యామెకు కలిగెను. కాని ఆమె భర్తగారు ప్రభుత్వోద్యోగి అగుట వలనను, ఆయన ఒకచోట నుండక, వివిధ ప్రాంతములందు పనిచేయుచుండుట వలనను ఆమెకు తగిన అవకాశము లభింపలేదు. పై చెప్పినరీతిగ ఆయన 1928 లో నుపకార వేతనమును పొంది బెజవాడకు వచ్చి స్థిర నివాసము నేర్పరచికొనిన పిమ్మట నా యవకాశ మామెకు లభించెను.

ప్రజాసేవ

అప్పటి నుండి ఆమె అనేక మహిళా సంఘములందును ప్రజా సంస్థలందును సభ్యురాలై అనేక విధములుగా ప్రజాసేవ చేయసాగెను. ఆమె మహిళాసంక్షేమ ఆరోగ్యశిశు సంరక్షణ కార్యక్రమములందు గ్రంథాలయోద్యమమునందు చాల కష్టపడి పనిచేయుచుండెను. ఆ కాలమున బెజవాడలో స్త్రీల క్లబ్‌లో మహిళాసంఘమునందామె ప్రముఖురాలుగ నుండి, మునిసిపాలిటీవారి సహాయముతో ప్రసూతి శిశుసంరక్షణ కేంద్రము నడపుచుండెను. బీదవారి శిశువులకు ఉచితముగా పాలుపోయుటలోను, వారి పిల్లలకు తలలంటి ఒట్టలనిచ్చి ఆదరించుటలోను ఆమె స్వయముగ పనిచేయుట చూచి చాలమంది ఆశ్చర్యపడుచుండిరి. డాక్టర్ దిగవల్లి సుబ్బారావుగారు హెల్తాఫీసరుగా నుండగా నీమె బెజవాడలో హెల్తు అండ్ బేబీ వీక్ అనబడు ఆరోగ్య శిశు వారోత్సవములను జయప్రదముగా నిర్వహించెను. బెజవాడ మహిళా సంఘమునందే గాక అఖిలభారత సంఘ కార్యక్రమమునందు కూడ ఆంధ్ర మహిళా ప్రతినిధిగా, కలకత్తా మొదలగు పట్టణములకు పోయి పాల్గొనెను.

రెండవ ప్రపంచ సంగ్రామ సందర్భమునందు ప్రభుత్వమువారు దేశ రక్షణము కొరకు నెలకొల్పిన అధికార, అనధికార సంఘము లందును ఆమె పనిచేసి మెప్పు పొందెను.

బెజవాడలో కొన్ని సంవత్సరములు గౌరవ మేజస్ట్రీటుగా నుండి తన బుద్ధి కౌశలము చేతను, న్యాయదృష్టివలనను అతి సమర్థతలో పనిచేసెను. ఆ కాలములో సీతాబాయమ్మగారు అధికారవర్గములందు, అనధికారవర్గము లందును కూడా చాలా గౌరవింప బడుచుండిరి.

పూర్ణయ్య, సీతాబాయమ్మగార్లకు ఇద్దరు కుమార్తెలను, నలుగురు కుమారులను కలిగిరి. వారి కుమారులలో ఆనందరావుగారు భారత సైన్యమున ఆర్డిలరీ శాఖలో మేజర్ పదవిని పొంది పనిచేయుచున్నారు. రెండవ కుమారుడగు డాక్టర్ అమృతరావుగారు లెఫ్టినెంట్ కర్నలుగ నున్నారు. మూడవ కుమారుడు శ్రీనివాసరావు, నాల్గవ కుమారుడు రవీంద్రనాథుగార్లు కూడా పెద్ద పరీక్షలందు తీర్ణులై ఉద్యోగములందున్నారు కుమార్తెలలో కాంతాబాలు ఆంధ్ర విశ్వవిద్యాలయమునందు చదువుచున్నది. ఆమె ప్రతిభ వలన విద్య సభ్యురాలు మరియు కుమారుడు కూడ చదువుచున్నారు. రెండవ కుమార్తె ప్రేమమ్మ విద్యాభ్యాస కాలముననే మరణించెను.

సీతాబాయమ్మగారు క్యాన్సరువ్యాధి వలన 1948 మే 20వ తేదీన పునహ నగరమునందు దివంగతులైరి.

సీతాబాయమ్మగారి జీవిత చరిత్రలో చాల విశేషములున్నను గాంధి మహాత్మునికి సంబంధించిన రెండు ఘట్టములు చాలా గొప్పవి. శ్రీ పూర్ణయ్య పంతులుగారు చాల కాలమితర భాషా ప్రాంతములందు ఉద్యోగము చేసి 1920లో బెజవాడ టెలిగ్రాఫ్ ఆఫీసుకు డిప్యూటీ సూపరింటెండెంట్‌గా వచ్చిరి.

గాంధీజీ దర్శనం

అది సహాయ నిరాకరణ మహోద్యమ కాలము. గాంధీ మహాత్ముడు 1921 మార్చి 31 వ తేదీన బెజవాడలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభల నిమిత్తము వచ్చిరి. తిలక్ స్వరాజ్య నిధికొక కోటి రూపాయలు ప్రోగు చేయుటకును, ఒక కోటిమంది కాంగ్రెసు సభ్యులను ప్రోగు చేయుటకును, ఇరువది లక్షల రాట్నములను నెలకొల్పి ఖాదీ ప్రచారము చేయుటకును, ఒక సంవత్సరములో స్వరాజ్యము సంపాదించుటకు మహాత్ముడు దీక్ష వహించి అనేక సభలందు మహోపన్యాసమును గానించిరి.

ఆ కాలమున మహాత్ముని దర్శించి తరించుటకు లక్షోపలక్షల ప్రజలు విరుగబడి వచ్చుచుండిరి. ఆయన సందేశమును వినిన స్త్రీలు, పురుషులు యథాశక్తి ఆయన ఉద్యమమునకు తోడ్పడుటకు ఉత్సహించుచుండిరి ఆ సందర్భముగ బెజవాడలో టెలిగ్రాఫ్ ఆఫీసు అవరణ గోడ కావలనున్న మునిసిపల్ రహదారిలో స్త్రీల సభ జరిగెను. ఆ సభయందు మహాత్ముడుపన్యసించెను. అప్పుడా టెలిగ్రాఫ్ ఆఫీసు వెనుక భాగముననే శ్రీ పూర్ణయ్యగారు కాపురముండిరి. సీతాబాయమ్మగారు తన రెండవ కుమార్తెను మార్చి 2 వ తేదీన ప్రసవించి బాలింతరాలుగా నుండిరి. ఆలాటప్పుడు, ఆంతవద్దగరలో అంతటి మహా పురుషుడు పచ్చి పువస్యనీచుచుండగా ఆయనను దర్శింతకుందుట కెట్లు మన సొప్పును? అందువలన నామె అతి సాహసముతో నా సభకు పోయి మహాత్ముని దర్శనము చేసి వచ్చెను.

ఈశ్వరానుగ్రహము కలుగుటకు ముందు భక్తులకు కష్టములు కలుగునట్లే మహాత్ముని దర్శనానంతర మాయన యనుగ్రహము కలుగు లోపల సీతాబాయమ్మగారికి కొన్ని కష్టములు కలిగెను.

ప్రభుత్వాగ్రహం

గాంధీ మహాత్ముని కీ దేశములో గొప్ప పలుకుబడి కలిగి సహాయ నిరాకరణోద్యమము విజృంభించుచుండుట చూచి, బ్రిటిషు ప్రభుత్వమువారు దాని నణచుటకు అనేక కఠిన తర్యలను గైకొనసాగిరి. ఉద్యమమున చేరినవారికి కఠిన శిక్షలు విధించిరి సభలను నిషేధించిరి. ప్రజలను భయపెట్టుట కనేక విధంబు తర్యలు ప్రారంభించిరి.

ప్రభుత్వోద్యోగులకు మహాత్ముని పైనెంత భక్తి యున్నను, లోపల నెంత దేశాభిమాన మున్నను వారు సభలకు పోవుటకు వీలులేదు. తిలక్ స్వరాజ్యనిధికి చందా నిచ్చుటకు వీలులేదు. ఖద్దరు ధరించకూడదనను నిషేధాలు లేకున్నను దానిని ధరించినచో పై అధికారు లనుమానింతురు. ఉద్యమము తీవ్రముగా వ్యాపించుట చూచి ప్రభుత్వోద్యోగుల భార్యలుగాని, వారి బిడ్డలుగాని, వారిపై నాధారపడువారుగాని సహాయ నిరాకరణ మహోద్యమము నందేవిధముగ పాల్గొననుకూడ ప్రభుత్వమువారా యుద్యోగులపైన తర్య తీసికొనసాగిరి.

ఇటువంటి పరిస్థితులలో సీతాబాయమ్మగారు చేసిన సాహసకృత్యము వలన ఆమె భర్తగారికి చిక్కులు కలుగుటలో నాశ్చర్య మేమున్నది? దీనికితోడు ఆ సమయమున బెజవాడ టెలిగ్రాఫ్ ఆఫీసులో పనిచేయు ఉద్యోగులలో కొన్ని విశేషములు జరిగెను. సుబ్బారావు, రాజారావు అను ఉద్యోగులిరువురు ఖద్దరు ధరించుచుండిరి. వీరు గాంధీ టోపీలు కూడ ధరించి తిరుగుటవలన పోలీసు అధికారులకు కన్నెర్రగా నుండెను ఆ యాఫీసులో తిలక్ స్వరాజ్యనిధికి చందాలు ప్రోగు చేయబడినట్లు తెలియవచ్చెను. ఆఫీసులోని యుద్యోగులకల్లబ్బునకు తెప్పించు పత్రికలలో ఆంధ్రపత్రిక, హిందూ, బొంబాయి క్రానికల పత్రికలు సహాయ నిరాకరణోద్యమమువట్ల నభిమానము కలవి. ఆ కాలమున ప్రభుత్వ భక్తులగు నొక పక్షమువారు ప్రకటించు జస్టిసు పత్రికను తెప్పించుటకు ఆఫీసులో కొందరు అంగీకరింపనందువలన కక్షలుముదిరినవి. పూర్ణయ్య పంతులుగారు సౌమ్యులుగ నుండినను అధికారమునుబట్టి తనక్రింద యుద్యోగులు తప్పు చేసినప్పుడు కఠినముగ మందలించుచుండిరి. అందువలన కొందరాయనను ద్వేషించిరి.

నేరారోపణ

అంతట నెవరో ఆయనపైన లేఖపోని సంగతులు కలిపించి ఆకాశ రామన్న ఉత్తరములను పై వారికి పంపిరి. ఆయనపై మోపబడిన సామాన్య నిందలను పై వారు నమ్మకపోయినను, సహాయ నిరాకరణోద్యమము నందభిమానము చూపుచుండెనను నిందను గూర్చి మాత్రము చాల తీవ్రముగ ఆలోచించిరి. ఆయనను గూర్చి కొంత రహస్య విచారణ చేసిరి. ఆయన భార్య గాంధీ మహాత్ముని సభకు వెళ్ళి ఒక బంగారు గొలుసు సమర్పించెనని యెవరో చెప్పిరి. ఆఫీసులో తిలక్ స్వరాజ్య నిధి ప్రోగు చేయుట, యుద్యమము నుత్సహించు పత్రికలు తెప్పించుచు జస్టిసు పత్రికను తెప్పించకుండుట మొదలగు సంగతులనేగాక బెజవాడలోని

[మిగతా 5 వ పేజీలో]

ఇటీవల వార్తా పత్రికలలో మన దేశాన్ని తరతరాలుగా పీడిస్తున్న మశూచి గురించి, క్షయరోగాన్ని గురించి, పైలేరియా జ్వరాన్ని గురించి, మలేరియా జ్వరాన్ని గురించి గవర్నమెంటువారు చేస్తున్న ప్రచారాలు తరిమే పుటాలు పీటివి రూపు మాపడానికి లక్షలకొలది ధనం వినియోగపరచడం జరుగుతున్నది. కాని ప్రజలందరు ఈ జబ్బు లెలా వస్తున్నాయో, వీటి నివారణోపాయాలేమిటో సంపూర్ణంగా తెలుసుకొని ప్రభుత్వానికి లోద్దపడితే తప్ప వాటిని రూపుమాపడం కష్టతరమేగాక అసాధ్యం కూడాను!

ఇతర దేశాలలో ప్రజ లందరు కొద్దో గొప్పో చదువుకున్నవారు గనుక ఈ అంటు వ్యాధులను తమ తమ దేశాలలో సంపూర్ణంగా రూపుమాపగలిగారు. మన దేశంలో ప్రతివారూ విద్యావంతు లయ్యేవరకూ విజ్ఞానవంతులయ్యేవరకూ, ఈ జబ్బులు మనల్ని విడవవనడం అతిశయోక్తి కాదు.

డాక్టర్ వి. సి. కామరాజు

మలేరియా జ్వరం మన దేశంలో వరుస జ్వరమని కొందరు, మన్యపు జ్వరమని కొందరు పిలుస్తారు. దీనికి కారణం ఒక విధమైన సూక్ష్మక్రిములు రక్తంలో ప్రవేశించడం, ఇవి రక్తంలోని ఎర్రకణాలలో దూరి వాటినితిని బ్రతికడం, బలపడం, రక్తకణాలను నాశనం చెయ్యడం, మనిషిని దుర్బలుని చేసి కొన్ని సంవత్సరాలలో చంపడం. ఈ క్రిములలో నాలుగు రకాల క్రిములుండి నాలుగు రకాలుగా జ్వరం వస్తుంది. మలేరియా జ్వరంతో బాధపడుతున్న మనిషిని దోమలు కరచి ఆ రక్తాన్ని పీల్చి తిరిగి ఇంకొకరిని కరవగానే ఈ క్రిములు దోమ కాటుద్వారా ఇంకొకరి రక్తంలో ప్రవేశించడంవల్ల ఇది ఒకరినుంచి మరొకరి కంటుకోవడం జరుగుతున్నది. కొన్ని జబ్బులలో ఒకరి శరీరంలోంచి రక్తం తీసి ఇంకొకరి శరీరంలోని రక్తంలోకి ఎక్కించడం జరుగుతుండడం వల్ల, కొన్ని కేసులలో అజాగ్రత్తగా తీసిన రక్తం ద్వారా ఇంకొకరికిది అంటుకోవచ్చు. ఈ జబ్బుకి పుట్టినిల్లు కొండప్రదేశాలు, అడవి ప్రదేశాలు. మన రాష్ట్రంలో ఏలేశ్వరం, రంపచోడవరం, భద్రాచలం, మొన్న మొన్నటి వరకు తిరుమల కొండ, మొదలైన పేర్లు చెబుతే మన్యపు జ్వరం చటుక్కున గుర్తుకు వస్తుంది. ఏ కారణం వల్లనైనా అక్కడికి వెళ్ళవలసి వస్తే తిరిగి ఇంటికి రాగానే ఈ జ్వరంతో పడడం, ఇది ఇతరుల కంటుకోవడం, అందువల్ల దేశమంతా మన్యపు ప్రదేశాలలోనే గాక ప్రతి పట్టణవాసులో, ప్రతి పల్లెలో మొన్న మొన్నటి వరకు ఉండడం సంభవించింది మొన్నటి వరకు అని ఎందుకన్నానంటే ఇటీవల మన ప్రభుత్వం వారమలు చేస్తున్న పంచవర్ష ప్రణాళికలో మలేరియా రూపు మాపడం ఒకలక్ష్యంకాబట్టి వారుచేసిన బ్రహ్మప్రయత్నం వల్ల, ఈ జ్వరం ఇప్పుడు అంతగా కనపడడం లేదు. కాని దోమలను రూపుమాపడానికి వీరుచేసే బ్రహ్మప్రయత్నమంతా బ్రహ్మస్వస్థితోనే యుద్ధమవడం చేత ప్రతిమనిషి తోడ్పాటు వుంచేనేగాని ఇది తాత్కాలికంగా అయినా తగ్గించలేము.

ఆరోగ్య రక్షణ

మలేరియా జ్వరం

డాక్టర్ వి. సి. కామరాజు

కంబళ్లన్ని తెచ్చికప్పినా తగ్గనంత విపరీతమైన చలివస్తుంది.

ఈ చలితో వణుకుతుండగానే తీవ్రమైన జ్వరం వస్తుంది.

కొందరికి ఈ చలిరాకముందు తలనొప్పి, అస్వస్థతలతో ప్రారంభించవచ్చు.

ఈ తీవ్ర జ్వరం గంట మొదలు ఎనిమిదిగంటల వరకు వుండి, అమితమైన చెమటలు పట్టి తగ్గుతుంది. చలి తీవ్రత, జ్వర తీవ్రత, చెమటల తీవ్రత దాని లక్షణాలు. కటుకున్న బట్టలు, పడుకొన్న దుప్పటి, కప్పుకున్న దుప్పటి తడిసేటంత చెమట! ఈ జ్వరం తగ్గిగానే పాపం ఆరోగి పూర్తిగా తగ్గిందనే అనుకుంటాడు. కాని తిరిగి ఏ టైముకి జ్వరం వచ్చిందో తిరిగి గడియారం ప్రకారం సరిగ్గా ఆ టైముకే 48 గంటలకు తిరిగి చలిరావడం, జ్వరం రావడం ఎనిమిది గంటలు కాయడం, చెమటలు పట్టడం. తగ్గడం. స్వస్థత కలగడం జరుగుతుంది. తిరిగి రోజు విడిచి రోజు జ్వరం రావలిసిందే!

ఇది ఒక రకం మలేరియా. రెండవ రకం మలేరియాలో చలి ఇంత ప్రబలంగా వుండకపోవచ్చు. తలనొప్పి అధికంగా వుండవచ్చు. జ్వరం హఠాత్తుగా హెచ్చుకుండా క్రమేపీ హెచ్చవచ్చు. తగ్గే సరికి ఎనిమిది గంటలబదులు 20 గాని 36 గాని గంటలు పట్టవచ్చు వీరసం అధికంగా వుండవచ్చు. జ్వరం హఠాత్తుగా తగ్గకుండా క్రమేపీ తగ్గవచ్చు. తిరిగి జ్వరం రాక తప్పదు. కాని ఇది మొదటి రకం మాదిరి వరసగా రోజు విడిచి రోజు రాక దానిస్థంపచ్చినట్టు ఒక పద్ధతి వనుసరించక తిరిగి తిరిగి రావచ్చు. జ్వరంలేని ధోజులలో స్వస్థత కనపడక రోగి విపరీతమైన చెప్పలేని అస్వస్థతతో బాధ పడవచ్చు.

కొన్ని కేసులలో జ్వరం పూర్తిగా విడవక తిరిగి పెద్ద జ్వరం వచ్చే వరకు 'రోజ్వరం' వుండవచ్చు. కొన్ని కేసులలో ప్రతిరోజూ వేరు చేడు దోమలు కరచుటచే రెండు రకాల మలేరియా పుడుగులు లోనప్రవేశించి అది రక్తంలో వేర్వేరు రోజులలో పరిపక్వమవడంవల్ల రెండు రకాల జ్వరాలు కలిసిపోయి జ్వరానికొక స్వరూపం తేలకుండా తీవ్రంగా రావచ్చు.

మూడవరకం సెరిబ్రల్ మలేరియా అనగా మెదడు సంబంధమైనదనవచ్చు. దీని లక్షణాలు భయంకరంగా వుంటాయి. ఇది ఒక ప్రత్యేక జాతి మలేరియా క్రిమివల్ల కలుగుతుంది.

జ్వరం తీవ్రమవగానే వరకు మాటలు, బుద్ధిమాంద్యం, తెలివి తప్పిపోవడం, జరిగి తరువాత ఫిట్సు రావచ్చు. అనేక మందికి 24 గంటలలో మరణం తప్పదు. తక్షణం జబ్బు ఏలానా అని రక్తపరీక్షవల్ల తెలుసుకుని సరియైన వైద్యంచేస్తే ఈ రోగులకు మరణంరాకుండా కాపాడవచ్చు.

రక్త పరీక్ష చేయడానికి వీలులేని కేసులలో ఎప్పుడైతే మొదటి రోజునే జ్వరంలో ఈ పైలక్షణాలు కలుగుతాయో వాటికి వెంటనే మలేరియామాత్రలు వేయవలసినదే. ఈ రోజులలోమూడుమాత్రలు ఒక్క మోతాదుగా వేస్తే చాలు. మలేరియా ఎంత మోరమైనదైనా రెండురోజులకు కుదురుతుంది. ఈ మాత్రల పేరు పాల్కు. దేవిస్ కంపెనీవారి కేమోక్విన్. ఈ మాత్రలు మింగే శక్తి తప్పిపోతే తగు ఇంజక్షన్ చేయించాలి. మొదట చలి, వెంటనే తీవ్రజ్వరం దానిమీద మొదటిరోజునే వరకుమాటలు రాగానే అది ఏ జ్వరమైనా ఈమాత్రలువెయ్యడం మంచిది. వరకుగా మాట్లాడు స్థితిలో మాత్రలు మ్రింగగలిగే వుంటారు. తెలివి తప్పితే ఈ జాతి మందే ఇంజక్షను స్వరూపంలో ఇవ్వవచ్చు.

1944 లో జపానువారు భారత దేశంపై దండయాత్ర ప్రారంభించగానే మన సేనలకు తొందర తొందరగా శిక్షణనిచ్చి అస్సాం, బర్మాలకు పంపవలసివచ్చింది. ఈ సేనలు అడవులలో పోతుండగా జపానువారు గోతులలో, కొండ గుహలలో, చెట్లపై దాక్కుని దొంగదాటున తలలు నరకడం, తుపాకులు పేల్చడం ప్రారంభించి అనేకులను చంపివేశారు.

కాని ఇతరులు అనేకులు హఠాత్తుగా ఈ మలేరియా జ్వరానికి లోనై 24 గంటలలో చావడం జరిగింది. మొత్తం మీద తుపాకి గుండ్లవల్ల చనిపోయినవారి సంఖ్యకన్న ఈ మలేరియావల్ల చనిపోయినవారి సంఖ్య ఎక్కువైనది. వెంటనే రెండు మలేరియా చికిత్స జట్లను ఈ సేనల వెనుక వెంటనేపంపించి మలేరియా కేసులను వెంటనేకుదిర్చి సాధ్యమైనంతత్వరలో వారిని తిరిగిపోరాడడానికై అందింపడం జరిగింది.

(సశేషం)



"పిల్లల గౌనుల కాలర్లకు"

ఎం పుల్లయ్య (జనగామ్)

సమాజాభ్యుదయం - మహిళలు వహించదగు పాత్ర

2

సమాజాభివృద్ధి కార్యక్రమాలలో మహిళ పాత్ర అమూల్యమైనది. ఒకవైపు వసుధైక ప్రపంచ స్థాపన, శాంతి సంరక్షణ నినాదాలు భూనభోంతరాలు మారుమ్రోగుతుంటే; మరొక దిక్కు అణ్వస్త్ర పరీక్షలు విశ్వాంతరాళాలవికి జొచ్చుకుపోతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానంతోబాటు క్రోధం, అసూయలతో కూడిన అమానవీయ చర్యలు వృద్ధిపొందుతున్నాయి. ఇలాంటి కాలమాన పరిస్థితులలో మహిళ తన ప్రవృత్తిని సమాజాభ్యుదయంవైపు మళ్ళించాలి.

ప్రాచీన యుగంలోను స్త్రీలు తమ బిడ్డలను సమాజ సేవ కనుగుణంగా తీర్చిదిద్దుకొని ఆదర్శవంతులార్కమైన యశస్సుగాంచారు. సరస్వతి, తన మానస పుత్రుడైన నారదమహర్షిని సకల సంగీత కళాకోవిదునిగా జేసి, ఆ కళను విశ్వవ్యాప్తి నొనర్చుటకు దోహదం చేసింది. లక్ష్మీ దేవి ప్రణయ సామ్రాజ్య నేతగా, దాంపత్య సౌఖ్యాలను సృష్టించి మన్మథుని రూపొందించింది. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణా ప్రేరేతునిగా వినాయకుని సృజించింది పార్వతి.

అర్ష స్త్రీలు తమ సంతానాన్ని జీవితేశ్వరులను కృషీవలులుగా చేసి విశ్వసంరక్షకులుగా రూపొందించారు వారు దేవతా స్వరూపిణులయి, కుటుంబ పరిరక్షణ బాధ్యతలను నిర్వహించక తమ సంతానాన్ని ప్రజారక్షకులుగా తయారు చేశారు.

పారిజాతమంగా పేరు పొందిన, పుష్పలుచుకుంటున్న, సామ్రాజ్య సుస్థిరతకు, వీరమాత, వీరపత్నియై సామ్రాజ్య సంరక్షణకు పాటుపడిన మహిళలు లేకపోలేదు.

వర్తమానంలో స్త్రీలు "సమాన హక్కులు సమాన బాధ్యతలు" అనే వాదాన్ని చేయూతగొని విప్లవాత్మకమైన పోరాటాన్ని సాగిస్తున్నారు.

ప్రతి మహిళ తాను సముపార్జించిన విద్యను సమష్టి వ్యవస్థకు పరిమితం చేసి, తమ సంతానాన్ని భావి భారత భాగ్యోదయానికై తీర్చిదిద్దాలి"

సి ఎస్. ప్రసాద్.

* * *

సమాజాభ్యుదయంలో మహిళల పాత్ర నేడు ఎంతో విశిష్టమైన స్థానం కలిగి వుంది. ప్రతి స్త్రీ సమాజ పురోభివృద్ధికి తన కాయకక్తులా పాటుపడాలి.

పూర్వం స్త్రీకి సమాజంలో గౌరవమున్నా ప్రత్యేకత అంటూ ఏమీ ఉండేది కాదు. స్త్రీని భార్యగాను, మాతృమూర్తిగాను గౌరవించడమే జరిగేది. కాని నేటి మహిళలు మగవారితో సమానంగా విద్య నభ్యసించి, ఉద్యోగాలు చేస్తున్నారు. అన్ని రంగాలలోను ముందుకు వస్తున్నారు ఈనాటి మగువ, మగవారి అడుగులకు మడుగు లొత్తే బానిస కాదు, వారితో సమానంగా నిలబడగల ధీర. పవిత్రమైన ఓటును ఉపయోగించే హక్కు కలిగి వుంది. ఈనాటి స్త్రీ అబల కాదు సబల.

మహిళలు ఉన్నత విద్య నభ్యసించి తమ సంతానాన్ని విద్యావంతులుగా చేయుటలో గృహస్థవిద్య కీలకముగా దూరాలోచించాలి

సమాజపరిగతి మహిళ తన్నిగా తన కర్తవ్యాల నెరవేర్చిన్తూ, ధర్మము అర్థకంగా తోడ్పడడానికి ఉద్యోగం చేయవచ్చు పరాధీన కాదు.

పైపిష్టులుగా, డాక్టర్లుగా, ప్లీడర్లుగా, నర్సులుగా, ఇంజనీర్లుగా ఎవరికీ తగిన వృత్తిని వారు నిర్వహిస్తూ సమాజాభ్యుదయానికి పాటుపడాలి మహిళలు. విజ్ఞాన, వినోద కార్యక్రమాలలో పాల్గొనాలి. ప్రతిచోట మహిళా సంఘాలు స్థాపించి, మహిళల ఉన్నతిని చాటాలి. ప్రతి మహిళ అటు కుటుంబాన్ని చూచుకొంటూ, ఇటు సమాజానికి తన చేతనైనంత సహాయం చేస్తుండాలి. నేటి మగువలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభ్యమవుతున్నాయి. దీనివల్ల స్త్రీ ముందంజ వేయగల్గుతోంది. సమాజాభ్యుదయంలో మహిళల స్థానం అగ్రస్థానం వహించాలి.

"ముదితల్ నేర్వగ రానివిద్యకలచే ముద్దార నేర్పించినన్" అన్న సూక్తి అబద్ధం కాదు. స్త్రీలు ఏ రంగంలోనైనా ముందంజ వేయగలరు ప్రయత్నిస్తే.

కుమారి మేడు పార్వతి.

* * *

నవ సమాజ నిర్మాణ కృషిలో మహిళల కర్తవ్యం అనంతం. ప్రతి భారత నారి నవ సమాజ నిర్మాణ పథంలో తన పాత్ర - ఎంత క్లిష్టమైనదైనా - గణనీయంగా నిర్వహించిననాడే మన సమాజం పురోభివృద్ధి గాంచుతుంది. ప్రతి మహిళ తన దేశ సమాజపు పురోభివృద్ధిని కాంక్షించి తన పాత్రను నిర్వహించడానికి ముందు ఎవరికి వారే ఆత్మ పరిశీలన చేసుకొని సమాజాభ్యుదయం కొరకు కంకణధారిణి అయిన నాడే మన దేశం ఇతర దేశాలదరి ముందంజ వేస్తుంది. సాంఘిక సేవ పరాయణురాలిగా, కళాకారిణిగా, ఉపాధ్యాయినిగా, గృహిణిగా, మహిళ తన బాధ్యతలను నిరంతర కార్యదీక్షతో ఏ ఒక్క రంగంలో అయినా తన పాత్రను సంపూర్తిగా నిర్వర్తించాలి.

సాహిత్యంలో అభిలాష కలవారైనచో విరామ సమయాన్ని సద్వినియోగపరచి సాహిత్యసేవ చేయవచ్చు.

సంఘం, సమాజం అంటే ఏమిటో తెలియని మహిళలు మనలో లేకపోలేదు సంఘమన్నను, సమాజమన్నను, మన అందరి కలయికయే. కనుక, ఈ సంఘం, ఈ సమాజం అభ్యుదయపథంలో పురోభివృద్ధి గాంతవలెనంటే మహిళ తన బాధ్యతలను క్రమం తప్పక పాటించాలి.

నేటి సమాజంలో స్వైర విహారం చేస్తున్న వరకట్న పిశాచిని పారద్రోలగల శక్తి మహిళక

సరిహద్దుల రక్షణకు ప్రభుత్వం జరిపే చర్య

ప్రజలు పూర్తిగా బలపరచగలరని రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబర్ 14 —

చైనీయులు భారత భూ భాగంనుంచి వైదొలగి తమ శత్రుచర్యలను విరమించగలరని తాను ఆశిస్తున్నట్టు రాష్ట్రపతి రాధాకృష్ణన్ నే డిక్కడ తెలిపారు.

వాణిజ్య సంఘాల సంయుక్త మండలి వారు తన గౌరవార్థం ఏర్పాటుచేసిన సభలో డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ, చైనాతో ప్రస్తుతం మన అభీష్టానికి వ్యతిరేకంగానే వివాదం సంభవించినదని అన్నారు.

ఇప్పటికైనా చైనావారు భారత భూ భాగం నుంచి ఉపసంహరించుకొని ఇతర విషయాలను గురించి మనం పరిశీలన జరపడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించాలని ఆయన చెప్పారు.

సరిహద్దు వివాదం వున్నంతవరకు దేశం అంతా ఏకం అయి నిలచి ప్రభుత్వానికి అండదండలుగా వుండాలని ఆయన అన్నారు

పంచవర్ష ప్రణాళికల విజయానికి ఆర్థిక పురోగతి సాధనకు మాత్రమే కాక దేశ రక్షణలో కూడా ప్రజలు తోడ్పడాలని ఆయన చెప్పారు.

దేశ ఆర్థిక స్థోమతను పెంపొందింపజేయవలసిందిగా ఆయన వాణిజ్యవేత్తలకు విజ్ఞప్తిచేశారు.

పర్తకుల కోర్కెలకు తగు పరిశీలన జరిపించుతుందనడంలో ఎట్టి సందేహం లేదని ఆయన అన్నారు.

వాణిజ్య సంఘాల సంయుక్త మండలి చేరు విధనాలే తనకు ఒకందుకు సంతోషం కలుగుతుందని దానికి కారణం వివిధ మతాలవారు, వివిధ వర్గాలవారు ఒకే ప్రయోజనం కోసం కృషిచేస్తున్నారని ఆయన చెప్పారు.

అంతకుముందు మండలి అధ్యక్షుడు బావాభిచిత్తర్ సింగ్ స్వాగతం చెబుతూ కార్మిక లోకం అన్ని విషయాలలోను ప్రాతుత్వం వెనకనే వుంటుందని హామీ యిచ్చారు.

"యువకులకు సుశిక్షణ అవసరం"

విజయవాడ సభలో జిల్లాకలెక్టర్ శ్రీ కరీం ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 14—సరిహద్దుల వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా వున్న ఈ సమయంలో దేశరక్షణ కోసం యువకులను సుశిక్షితులుగా చేయడం అవసరమని కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్ ఎ. కరీం నే డిక్కడ అన్నారు.

ప్రముఖ వ్యాయామవేత్త శ్రీ దండమూడి రాజగోపాలరావు 47 వ జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటైన సభకు శ్రీ కరీం అధ్యక్షత వహిస్తూ, గరిడీలు, సాము, మల్లయుద్ధం మొదలయినవి అనాదిగా వస్తున్న విద్యలని, అయితే ఇటీవల కాలంలో నాగరికత పెంపొందిన కారణంగా ప్రజలు వాటిపై శ్రద్ధ తీసుకొనడం లేదని చెప్పారు.

వ్యాయామం చేయడంవల్ల ఆరోగ్యం, దేహదారుఢ్యం పెంపొందుతుందని ఆయన అన్నారు.

శ్రీ రాజగోపాల్ మనదేశంలోనే గాక విదేశాలలో కూడా మంచి వెయిట్ లిఫ్టర్ పేరు పొందారని ఆయన ప్రశంసించారు.

ఆతర్వాత విజయవాడ మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్ ఎం.ఎ. ఖుద్దూస్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశానికి ఆరోగ్యం, పుష్టిగల యువకులు కావాలని ఇందుకు ఆటలను అభివృద్ధి చేయాలని చెప్పారు.

అంతకుముందు శ్రీ ఏ. నాగేశ్వరరావు స్వాగతం పలికారు. శాసన సభ్యులు శ్రీ చెన్నుపాటి రామకోటయ్యకూడా ప్రసంగించారు.

క్రీడోత్సవసంఘంవారునిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి పుష్పం బాలసుందరం బహుమతులు పంచియిచ్చారు.

శ్రీ దండమూడి రాజగోపాలరావు ఉచిత రీతిని సమాధాన మిచ్చారు.

క్రీడోత్సవ సంఘంవారు నిర్వహించిన వివిధ పోటీలలో వరుసగా ఈ క్రిందివారు, ద్వితీయ, తృతీయ బహుమతులను పొందారు ప్రథమ.

దండీలు- (1) సి. హెచ్ వి. చెన్నయ్య, (2) టి. రామారావు. (3) పి. సాంబశివరావు. బస్కీలు - (1) ఎం. ఎల్ ఎస్. శంకరరావు, (2) టి. రామారావు (3) టి. ఎస్. ప్రకాశరావు.

నూరు మీటర్ల పరుగు పందెం. - ఎస్. గాదెయ్య. (2) వై. నారాయణ, (3) ఎస్. రామకృష్ణ.

400 మీటర్లు — (1) ఎ. యల్లప్ప (2) డి. రాజేంద్రప్రసాద్, (3) కె. ముత్తయ్య.

1500 మీటర్లు (1) పి పిన్నయ్య. (2) జి. నాగేశ్వరుడు, (3) పి తిరుపతయ్య.

వెయిట్ లిఫ్టింగ్ (1) ఎం. విశ్వరూపాచారి (2) పి. సాంబశివరావు. (3) ఎం. పి. కళాధర్.

20 మైళ్ళ సైకిల్ పందెం - (1) ఎస్ కె. నాబులు, (2) రామగోపాలరెడ్డి. (3) ఎస్. రాధాకృష్ణమూర్తి.

జిమ్నాస్టిక్స్- (1) కె. రామమోహనరావు. (2) టి. సూరిబాబు, (3) డి. రాధాకృష్ణ.

బెస్ట్ ఫిజిక్- (1) కె. రామమోహనరావు, (2) పి. రామకృష్ణ. (3) ఎం. ఎల్. ఎస్. శంకరరావు.

రవాణా సౌకర్యాల అభివృద్ధి

వాణిజ్య మండలుల సమాఖ్య సూచనకు ప్లానింగ్ కమిషన్ సమ్మతి

న్యూఢిల్లీ, అక్టోబరు 14—రవాణా సౌకర్యాలను మరింత సమర్థంగా వినియోగించుకొనే విషయంలో భారతీయ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ఏర్పాటు చేసిన రవాణా, విద్యుచ్ఛక్తి విషయాల పరిశీలన మహాసభ సూచనను ప్లానింగ్ కమిషన్ ఆమోదించింది.

ఈ సమాఖ్య ప్రతినిధులతో ప్లానింగ్ కమిషన్ నిన్న చర్చలు జరిపిన తర్వాత ఈ విషయం ప్రకటించబడింది.

దీని ప్రకారం పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థలు వచ్చే నెలలో తమకు ఏ మేరకు రవాణా సౌకర్యాలు అవసరమో ముందుగానే తెలియజేస్తాయి. ఆ అంచనాలపై ఆధారపడి రైల్వేమండలాలవారు సాధ్యమైనంత వరకు పూర్తి రవాణా సౌకర్యాలు కలిగించడానికి యత్నిస్తారు.

వచ్చే రెండుమాసాలలో ఇందుకు సంబంధించిన పూర్తి కార్యక్రమాన్ని రూపొందిస్తారు. తదుపరి చర్యలు రైల్వే మంత్రిత్వశాఖ తీసుకొనగలదు.

ఇండియాతో చర్చలకు పాకిస్తాన్ సంసిద్ధత

కరాచీ రేడియో ప్రకటన

కరాచీ, అక్టోబర్ 15—ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తతను తగ్గించడానికి ఇండియా చేసే ప్రతిపాదనను నా అంగీకరించడానికి పాకిస్తాన్ సిద్ధంగా వున్నదని విదేశాంగ శాఖ సన్నిహిత వర్గాలు తెలియజేసినట్టు నిన్న పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ముందుగా అన్ని సమస్యలపై పూర్తి భోగట్టాను నిర్ధం చేసిన పక్షంలో మంత్రులు స్థాయిని సమావేశం జరగడానికి పాకిస్తాన్ అంగీకరించగలదని ఆ వర్గాలు తెలియజేశాయి.

ఇండియా నుంచి ఇంతవరకు ఎట్టి ప్రతిపాదన రాలేదనికూడా వారు చెప్పారు.

సరిహద్దు, ఫరాక్కా బ్యారేజీవంటి ఇండో-పాకిస్తాన్ సమస్యల సత్వర పరిష్కారాన్ని పాకిస్తాన్ వాంఛిస్తున్నదని రేడియో ప్రకటించింది.

ఇండియా-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు సమస్య

ఢిల్లీపై కరాచీ పత్రికల నిందా ప్రచారం

కరాచీ, అక్టోబర్ 14—

ఇండియా-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు సమస్యపై పాకిస్తానీ పత్రికలు నేడు పెద్ద ఎత్తున భారతదేశంపై చైనా ధోరణిలో నిందా ప్రచారాన్ని ప్రారంభించినవి.

"దురాక్రమణకు ఇండియా యత్నం," "పాకిస్తాన్‌పై యుద్ధానికి ఇండియా సన్నాహాలు" అన్న పతాక శీర్షికలతో పాక్ పత్రికలు సరిహద్దు సమస్యపై ఆసక్తికరమైన కథలను అల్లినవి.

ఈశాన్య సరిహద్దులో చైనా దురాక్రమణ కొనగించడానికి ఇండియా చేస్తున్న తాజా ప్రయత్నాన్ని శ్రద్ధగా పరిశీలిస్తున్న కొంత మంది పాశ్చాత్య పరిశీలకుల దృష్టిలో ఇదే సమయంలో పాకిస్తాన్ ప్రారంభించిన నిందారోపణలు పడకుండా వుండలేవు.

తొలుత భారత భూభాగాన్ని ఆక్రమించుకొని, ఆ తర్వాత ఆ భూభాగానికి చెందిన వారు (ఇండియా) విముక్తి చర్యలను ప్రారంభించిన వెంటనే "దురాక్రమణ" "దురాక్రమణ" అంటూ ప్రకటించే చైనా ధోరణిలోనే పాక్ పత్రికల కథనం కూడా వుందని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

తన పాశ్చాత్య మిత్రుల దృష్టిలో ఇండియాను చులకన చేయడానికి, చైనాలో కలసి ఇండియాకు వ్యతిరేకంగా తన అభిప్రాయాన్ని వెల్లడించడానికి ఈ నిందారోపణ ఉద్దేశించబడినదని భావిస్తున్నాడు.

ఇవిగాక ప్రభాస్వామ్య రాజ్యాంగం కావాలంటున్న తూర్పు పాకిస్తాన్ ప్రజల దృష్టిని అంతరంగిక సమస్యలనుంచి మరల్చడానికి, ఫేజినది ఎగువ భాగంలోవున్న వివాదాస్పద ప్రాంతాన్ని మొదట తమకు స్వాధీనం చేస్తేనేగాని, సరిహద్దు వివాదంపై మంత్రివర్గ స్థాయిలో చర్చలు జరపడానికి తాను సిద్ధపడమని ఇండియాకు నోటీసును పంపించడానికి కూడా ఈ నిందా ప్రచారం కారణమై యుండవచ్చునని అనుకొంటున్నారు

ఇండియాపై పాకిస్తాన్ పత్రికలు చేసే నిందారోపణలలోని కొన్ని భాగాలు యివి: "చటగాంగ్ జిల్లాలోని అస్లాంగ్ మౌజాను ఆక్రమించుకొనడమే కాకుండా తూర్పు పాకిస్తాన్ సరిహద్దుపైన రెచ్చగొట్టే విధంగా ఇండియా మూడు సైనిక దళాలను మోహరింప చేసింది.

"మంత్రి వర్గస్థాయిలో చర్చలు జరగాలన్న ఇండియా కోరడం తన దురాక్రమణ వ్యూహాలను, తూర్పు పాకిస్తాన్ లో నికి చొచ్చుకొని రావడాన్ని కప్పిపుచ్చడానికి ఉద్దేశించినది మాత్రమే.

"గత సంవత్సరంలో గోవా పై దాడి వెడలే ముందు ఏ పరిస్థితి వున్నదో అదే పరిస్థితి ప్రస్తుతం ఇండియా తూర్పు సరిహద్దులో ఏర్పడివుంది. నేపా పరిస్థితి ఉద్రిక్తంగా వుండడంవల్ల ఇండియాలో పెద్ద గందరగోళంగా వుంది."

వాస్తవ పరిస్థితి

గత మార్చిలో కొన్ని పాకిస్తానీ దళాలు త్రిపురలోని వివాదాస్పద ప్రాంతంలో 40 ఎకరాలను ఆక్రమించుకొనడంతో తూర్పు పాకిస్తాన్ — త్రిపుర సరిహద్దుపై ఉద్రిక్తత ఏర్పడింది.

త్రిపుర పరిపాలనా వ్యవస్థ ఈ దురాక్రమణ విషయమై ఎన్నిసార్లు నిరసన తెలిపినా ఏమీ ప్రయోజనం కన్పించలేదు.

భారతీయ అధికారులలో సంప్రతించిన పిదప వివాదాస్పద ప్రాంతంనుంచి సైన్యాలను ఉపసంహరించ వలసిందిగా తూర్పు పాకిస్తాన్‌లోని స్థానికాధికారులకు ఆదేశించడం జరిగినదని జూన్ ఆరవ తేదీన పాకిస్తాన్ ప్రభుత్వం న్యూఢిల్లీకి తెలియజేసింది.

అయితే ఇలా జరుగకపోవడంతో వివాదాస్పదమైన ప్రాంతం నుంచి పాక్ సేనలను గెంటివేయడానికి భారత ప్రభుత్వం తన సరిహద్దు భద్రత దళాలకు ఉత్తరవు చేయవలసివచ్చింది.

"ప్రజల ఆరోగ్య రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే"

కొలంబోవద్ద ఆయుర్వేదపరిశోధనాసంస్థకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

కొలంబో, అక్టోబర్ 14—

ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వానికి సంబంధించిన విషయమని ప్రధాని నెహ్రూ నే డిక్కడ చెబుతూ, ప్రజల బాధలను ఆధారంగా చేసుకొని డబ్బు సంపాదించే విధానాన్ని తాను హర్షించలే నన్నారు.

సింహళ ప్రధాని స్వర్గీయ ఎస్. డబ్ల్యు. ఆర్. డి. బండారు నాయకే స్మృత్యర్థం స్థాపించిన ఆయుర్వేద పరిశోధనా సంస్థకు ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తూ, ఆయుర్వేదవైద్యం గణనీయమైన పురోగతి చెందుతున్నందుకు తాను హర్షిస్తున్నప్పటికీ, ఇప్పటివారు దానినిగురించి మాట్లాడేతీరు నిర్వహించేతీరు సంతృప్తికరంగా లేదని చెప్పారు.

అయితే ఇండియా, సింహళం, తదితర దేశాలలో ఆయుర్వేదంలో జరిగిన అభివృద్ధి చలనం లేకుండా వుండిపోయినదని. మంత్రోచ్చారణ మొదలైనవాటితో అది ఇంకా గతంలోనికే తొంగిచూస్తున్నదన ఆయన అన్నారు.

ఆయుర్వేదం, యునాని వైద్యాల విషయంలో తనకు పరిమితమైన జ్ఞానమే వున్నందువల్ల ఈ ప్రారంభోత్సవానికి తాను తగుదునా అన్న సంశయం కలిగిందని చెబుతూ, తనకు ప్రేమపాత్రుడు, స్నేహితుడు అయిన స్వర్గీయ బండారు నాయకే జ్ఞాపకార్థం నిర్మించిన సంస్థయినందువల్ల ఈ ప్రారంభోత్సవానికి తాను పూనుకొన్నానని ప్రధాని నెహ్రూ చెప్పారు.

కొలంబోకు ఎనిమిది మైళ్ళ దూరంలో వున్న నవిన్నా వద్ద స్థాపించిన ఈ సంస్థ వద్దకు ప్రధాని నెహ్రూ రాగానే సంప్రదాయ సిద్ధమైన దుస్తులను ధరించిన కాండ్యా నర్తకులు ఆయనకు ఘనస్వాగత మిచ్చారు.

ఆ తర్వాత శ్రీ నెహ్రూ సంస్థ ఆవరణలో ఎర్ర తందనపు మొక్కను నాటారు. ఆయన నాటిన మొక్కకు కొన్ని గజాల దూరంలో సింహళ ప్రధానికూడా తెల్ల తందనపు మొక్కను నాటారు.

18 ఎకరాల స్థలంలో పదహారు పడకలతో నిర్మించబడిన ఈ సంస్థలో ఆయుర్వేద చికిత్సలో పరిశోధన జరుపుతారు.

ప్రధాని నెహ్రూ నేడు సంస్థకు అనుబంధించిన నూరు పడకల ఆసుపత్రికికూడా ప్రారంభోత్సవం చేశారు.

ఆయుర్వేద పరిశోధనా సంస్థ ప్రారంభోత్సవానికి వివిధ దేశాల దౌత్య ప్రతినిధులు, సింహళం పార్లమెంటు సభ్యులు, ఆయుర్వేదిక్ వైద్యులు, మహారాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఏ. కె. సవంత్, 150 మంది భారతీయ ఆయుర్వేద వైద్యులతో సహా పెక్కుమంది హాజరైనారు.

ప్రధాని నెహ్రూ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ప్రపంచంలో ఔషధాల ఉత్పత్తి సంస్థలు పెరిగిపోవడంవల్ల తనకు ఆందోళనగా వున్నదని, ఎందువలనంటే కొత్తగా వచ్చిన ప్రతి మందును ప్రజానీకం ముందు వెనుకలు ఆలోచించకుండా కొంటున్నారని అన్నారు. దీని ఫలితంగా ఔషధాల ఉత్పత్తిదారులు ఏటా ఒక కొత్త మందును తయారు జేసి లక్షలకు లక్షలు డబ్బును గడిస్తున్నారని. ఇలా ప్రజల బాధల ఆధారంగా ధనాన్ని ఆర్జించే విధానాన్ని తాను హర్షించలేనని ఆయన చెప్పారు.

ప్రజల ఆరోగ్య రక్షణ బాధ్యత ప్రభుత్వానిదేనని చెబుతూ, ఈ విషయంలో ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాలను నిర్వహించాలని సూచించారు.

ఆయుర్వేద వైద్యశాస్త్రం విషయంలో జరిగే దర్యాప్తులో ప్రాచీనులు చెప్పినవాటిని కూడా గౌరవించాలని ఆయన చెప్పారు.

ఆయుర్వేద, యునానివిధానాలవిషయంలో కూడా శాస్త్రీయ పద్ధతిని అవలంబించ వలసిన ఆవసరం వున్నదని తాను భావిస్తున్నానని ఈ సంస్థవల్ల ఒక్క సింహళానికేగాక ఇండియాకుకూడా ప్రయోజనం చేకూరగలదని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

అక్టోబర్ 6 వ తేదీన విధ్వంసక చర్యలను ప్రేరేపించే ప్రదర్శనలు జరిపారన్న ఆరోపణపై పోర్చుగల్ ప్రభుత్వం బుధవారం నాడు పది మందిని అరెస్టు చేసినట్టు లిస్బన్ వార్త.

ఎమెన్ ఉత్తర సరిహద్దులో తీవ్ర సంఘర్షణ

కయిరో, అక్టోబర్14— ఎమెన్ ఉత్తర సరిహద్దులలోని పాడావద్ద ఎమెన్, సౌదీ అరేబియన్ సేనల మధ్య జరిగిన సంకుల సమరంలో విశేష నష్టం సంభవించినట్టు తెలుస్తున్నది.

ఉత్తర, ఈశాన్య సరిహద్దు ప్రాంతాలలో సమీకరించిన సౌదీ అరేబియన్. కొండజాతి సేనలపై ఎమెన్ విమానాలు బాంబుల వర్షం కురిపించినట్టు ఇక్కడికి అధికారపూర్వకంగా చేరిన వార్తలు తెల్పుతున్నవి.

రాజాజీ ప్రభృతులు లండన్ ఆగమనం

లండన్, అక్టోబర్ 14— గాంధీ శాంతి సంస్థ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి. ఆ ప్రతినిధివర్గం సభ్యులు అమెరికానుంచి నిన్న ఇక్కడకు వచ్చారు.

వారు రేపు ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్‌ను కలుసుకొంటారు. అదే రోజున వారు లేబర్‌పార్టీ నాయకుడు హ్యూ గెయిట్ స్కెల్‌నుకూడా కలుసుకుంటారు.

నగరంలో వుండగా అజ్ఞాత వ్యక్తి లేక ఉద్యమం నాయకుడు జాన్ కాలిన్‌ను కూడా ఈ ప్రతినిధివర్గం కలుసుకొంటుంది.

ప్రాథమిక విద్యా విధానం పునర్వ్యవస్థీకరణ

శ్రీ జయప్రకాశ్ సూచన

కటక్, అక్టోబరు 14—గ్రామీణ జనాభాకు గ్రామాల పారిశ్రామికీకరణకు తగినట్టు, ప్రాథమిక, సెకండరీ విద్యా విధానాన్ని పునర్వ్యవస్థీకరించడం అవసరమని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న సూచించారు.

అఖిలభారత సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల మహాసభ ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనకు శ్రీ జయప్రకాశ్ నిన్న ప్రారంభోత్సవం చేస్తూ జపాన్‌లో వరి మొక్కలు నాటే పనిలో వ్యవసాయదారులకు తోడ్పడడానికి వీలుగా గ్రామ ప్రాంతాలలో కొన్ని రోజులపాటు స్కూళ్ళు మూసివేస్తారని చెప్పారు.

మనది ఇప్పుడు స్వతంత్ర దేశమైనా ఇటువంటి పద్ధతి ఎక్కడ లేదని ఆయన అన్నారు.

ఇప్పటి విద్యా విధానం ఎక్కువగా గుమస్తాలను తయారు చేయడానికే ఉపయోగపడుతున్నదిగాని, విద్యార్థులు జయటకు వచ్చిన తర్వాత తమ సొంత కాళ్ళపై నిలబడేట్టు చేయలేకపోతున్నదని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

అయితే, ఈ విద్యా విధానాన్ని ఎలా పునర్వ్యవస్థీకరించాలన్న విషయాన్ని ఆలోచించవలసినవారు విద్యావేత్తలేనని ఆయన చెప్పారు.

రాజేన్‌బాబు గృహప్రవేశం

పాట్నా, అక్టోబరు 14—సదాఖత్ ఆశ్రమంలో తన కోసం కొత్తగా నిర్మించిన తొమ్మిది గదులుగల గృహంలోకి మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిన్న రాత్రి లాంఛనప్రాయంగా తమ నివాసమార్చారు.

ఈ గృహప్రవేశ మహోత్సవానికి సదాఖత్ ఆశ్రమంలోనివారు, బీహారు ఎక్సయిజు శాఖ మంత్రి ఆచార్య బదరీనాథ వర్మ ప్రభృతులు హాజరైనారు.

సిమెంటు ఉత్పత్తికి కొత్తగా లైసెన్సులు

మంజూరు చేయడానికి యత్నిస్తున్నట్టు కేంద్రమంత్రి శ్రీ కె. సి. రెడ్డి వివరణ

మద్రాసు, అక్టోబర్ 14—

సిమెంటు ఉత్పత్తి విషయంలో ప్రణాళికా లక్ష్యాలను మరింత విస్తృతపరచి, సిమెంటు ఉత్పత్తికి కొత్తగా లైసెన్సులు మంజూరు చేయవలసిన అవసరాన్ని ప్లానింగ్ కమిషన్‌కు సవివరంగా చెప్పడానికి తాము యత్నిస్తున్నట్టు కేంద్రమంత్రి శ్రీ కె. సి. రెడ్డి నే డిక్కడ చెప్పారు.

సిమెంటు ఉత్పత్తి పెరిగినప్పుడే దాని ధర తగ్గడానికి అవకాశం వుంటుందని ఆయన అన్నారు.

మద్రాసులో థర్మల్ విద్యుత్ కేంద్రం స్థాపనకు లైసెన్సు కోసం కొందరు పారిశ్రామిక వేత్తలు దరఖాస్తు చేసిన విషయాన్ని గురించి శ్రీ రెడ్డి ప్రస్తావిస్తూ ఉత్తర ఇండియానుంచికూడా యిట్టి దరఖాస్తు చేరినదని, వీటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు.

మద్రాసు రాష్ట్రంలో అదనంగా రెండు ఇటుకల ఉత్పత్తి కర్మాగారాల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం లైసెన్సు మంజూరు చేసినట్టు ఆయన వెల్లడించారు.

ఈ రెండు కర్మాగారాలుకూడా ఉత్పత్తి ప్రారంభించడంతో మద్రాసులో ఇటుకల ధర తగ్గగలదని ఆయన తెలిపారు.

కుటీర పరిశ్రమల అభివృద్ధి

అవసరమని డాక్టర్ రాజేంద్రప్రసాద్ సూచన

పాట్నా, అక్టోబరు 14— గాంధీజీ సూచించిన పద్ధతులలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచే నిమిత్తం లఘు పరిశ్రమలను, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలని మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిన్న సూచించారు.

"దేశానికి భారీ పరిశ్రమలు కూడా అవసరమేనని ఆయన చెప్పారు. అయితే లఘు, కుటీర పరిశ్రమలవలె అవి ఎక్కువమందికి ఉద్యోగావకాశాలు కల్పించజాలవన్నారు.

భారీ మహా విద్యాలయంలో పారిశ్రామిక శిక్షణ పొందుతున్నవారి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, యువకులు తమ బట్టలు సలగకుండావుండే పనులనే చేయాలన్న భావాన్ని విడిచిపెట్టి ఉత్పత్తిని సాధించే పనులకు దిగాలని మాజీ రాష్ట్రపతి హితవు చెప్పారు.

'చైనా నుగెంటివేయాలన్న నిర్ణయానికి తిరుగులేదు'

రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ స్పష్టీకరణ

తాను లొంగిపోయే షరతులపై ఇండియా శాంతిసంప్రతింపులు జరపబోదని ప్రకటన

బెంగుళూరు, అక్టోబర్ 14—

తన భూభాగం నుంచి చైనా సేనలను గెంటివేయడానికి ఇండియా కృతనిశ్చయంతో వున్నదని రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నే డిక్కడ వివరిస్తూ ఇతరులకు లొంగిపోయే షరతులపై భారత దేశం శాంతి సంభాషణలు జరుపబోదని స్పష్టంచేశారు.

ఇక్కడ జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీ కృష్ణమీనన్ ప్రసంగిస్తూ ఎక్కడా ఎటువంటి యుద్ధాన్ని ప్రారంభించాలన్న వాంఛ ఇండియాకు లేకపోయినా, తనపై దాడి జరిగితే మాత్రం ప్రతిఘటించి తీరగలదన్నారు.

"అబద్ధమనిపిస్తే నజీవంగా వున్నంతవరకు, తుది తుపాకి చేత నున్నంతవరకు మనం పోరాడి తీరుతాము" అని ఆయన ఉద్ఘాటించారు.

శాంతి సాధన అత్యంత ప్రధానమైన విషయం కనుక అందుకోసం ప్రపంచంలో ఎక్కడైనా ఇండియా అది సంప్రతింపులు సాగిస్తుందని శ్రీ కృష్ణమీనన్ తెలుపుతూ ఇతరులకులొంగిపోయే షరతుపైమాత్రంఇందుకు మనం అంగీకరించబోమన్నారు.

చైనావారి భూ భాగాన్ని ఇండియా ఆక్రమించలేదని, భారత భూ భాగాన్ని ఆక్రమించి, వాస్తవాన్ని దుష్ప్రచారం చేస్తున్న చైనా ప్రభుత్వంతోనే మనకు విభేదా లున్నవని ఆయన పేర్కొన్నారు.

చైనావారు ఆకాశాయ్ - చైనారోడ్డును నిర్మించడాన్ని గురించి శ్రీ కృష్ణమీనన్ ప్రస్తావిస్తూ ఈ విషయం ఇండియాకు తెలిసినప్పటి నుంచి చైనా తప్పుచేస్తున్నట్టు పెకింగ్‌కు చెబుతూ వచ్చామన్నారు.

సంప్రతింపులకు రావలసిందని ఇండియా చైనాకు తెలిపిందని కూడా శ్రీ మీనన్ అన్నారు.

చైనా కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని మొదట్లో గుర్తించిన దేశాలలో ఇండియా ఒకటని. ఐక్యరాజ్య సమితిలో దానికి సభ్యత్వం ఇవ్వాలన్న ప్రతిపాదనను కూడా మనం బలపరచామని శ్రీమీనన్ చెబుతూ సమితిలో ఇకముందుకూడా ఇండియా ఈ విధానాన్నే అనుసరించగలదన్నారు.

ఇండియా విదేశాంగ విధానాన్ని విమర్శించేవారిని గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఇండియా-చైనా సరిహద్దు వివాదంలో తాజాగా సంభవించిన పరిణామాల దృష్ట్యా చూసినా మన విదేశాంగ విధానాన్నిగాని, ఆర్థిక విధానాన్నిగాని సవరించవలసిన అవసరం లేదన్నారు.

ఇండియా ఇప్పటి విధానానికి స్వస్తి చెప్పి ఏదో ఒక కూటంతో సంబంధం ఏర్పరచుకొంటే ప్రతివారితో మనం యుద్ధంలో చిక్కుకొన గలమని, ఇప్పటి విధానాలే, అత్యంత ప్రయోజనకరంగా వున్నవని శ్రీ కృష్ణమీనన్ తెలిపారు.

నేడు చైనాకు ప్రపంచంలో ఆల్బేనియా తప్ప మిగతా దేశాలన్ని దూరంగావున్నవని శ్రీ మీనన్ చెప్పారు.

ఇండియా కొన్ని సిద్ధాంతాలను, సాంప్రదాయాలను ఏర్పరచు కొన్నదని, ఏ పరిస్థితులలోను అవి మార్చుచెందబోవని రక్షణ మంత్రి అన్నారు. ఒక వైపున మనం శాంతిని వాంఛిస్తుండగా వేరొక వైపున తప్పనిసరిగా మన సైనికరక్షణపట్ల మరింత శ్రద్ధ తీసికొనవలసి వచ్చినదన్నారు.

లడఖ్‌లోని కొన్ని ప్రాంతాలను చైనా ఆక్రమించినా శాంతియుత విధానాన్ని అవలంబించడానికి చైనాతో స్నేహంగా వుండడానికి ఇండియా యత్నించినదని రక్షణ మంత్రి చెప్పారు.

సైనిక చర్యకు దిగవలసిన అవసరం లేకుండా తన సంప్రదాయానికి అనుగుణంగా ఈ విధానాన్నే కొనసాగించాలని ఇండియా యత్నిస్తూ వచ్చినదని. అయితే చైనా వట్టి ఓడుతోను, స్నేహ భావంతోను కూడిన తన విధానం ఉపయోగపడలేదని ఇటీవల మనకు కానవచ్చినదని ఆయన అన్నారు.

ఈ కారణం వల్లనే మన సరిహద్దులను రక్షించే బాధ్యత సైన్యానికి అప్పగించాలన్న అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చినదన్నారు.

పశ్చిమంవైపున చైనాదళాలు విశేషంగా కేంద్రీకృతమైనందున మనంకూడా అక్కడి తప్పనిసరిగా సైనిక దళాలను ఏర్పరచ వలసి వచ్చినదన్నారు.

ఇండియాపై తమకుగల అధిక్యాన్ని ఉపయోగించుకుని చైనావారు మన భూభాగంలో స్థావరాలు కూడా ఏర్పరచుకున్నారని ఆయన చెబుతూ వారిసైన్యం ఎంత ఎక్కువగావున్న మనదళాలు తొంగిపోయిన ఘట్టంగాని, పారిపోయివచ్చిన ఘట్టంగాని ఒక్కటి లేకపోవడం సంతోషించదగిన విషయమన్నారు.

ఇప్పుడు మనం చేస్తున్న చర్య పూర్తిగా మన రక్షణకోసం ఉద్దేశించినదేనని రక్షణ మంత్రి స్పష్టం చేశారు.

యుద్ధం ప్రారంభించాలన్న వాంఛ ఇండియాకు లేకపోయినా ఇతరుల దాడికి అది ఎన్నడు లొంగబోదని, తుదివరకు పోరాడి తీరుతుందని శ్రీ మీనన్ చెప్పారు.

ఈ విషయంలో పార్టీ విభేదాలకు తావు లేదని మొత్తం భారతీయులందరికీ దీనితో సంబంధం వున్నదని ఆయన అన్నారు.

తర్వాత రక్షణమంత్రి తూర్పు ప్రాంతాన్ని గురించి ప్రస్తావిస్తూ ఇటీవలి వరకు చైనావారు అక్కడ దురాక్రమణకు దిగలేదని గత సెప్టెంబర్‌లో మన భూ భాగం లోకి వచ్చారని ఆయన చెప్పారు అప్పుడు మనం మన సరిహద్దుల రక్షణకు చర్యలు తీసుకొనవలసి వచ్చినదన్నారు.

చైనావారిని గెంటివేయాలన్న నిర్ణయానికి ఇండియా ప్రభుత్వం వచ్చినదని, ఒకరోజు పట్టినా, నూరు రోజులుపట్టినా, వెయ్యి రోజులు పట్టినా ఆ నిర్ణయం అమలు జరుగగలదని రక్షణమంత్రి తెలిపారు.

చైనాను గెంటివేయ వలసిందేనని, ఆ నిర్ణయంలో మార్పులకిగే ప్రశ్న లేదని ఆయన స్పష్టం చేశారు.

పాకిస్తాన్ యత్నాలపై విమర్శ

చైనీయులంటే తమకు నిజంగా ప్రేమ లేకపోయినప్పటికి ఇండియాను చికాకు పరచడానికే పాకిస్తాన్ పెకింగ్‌తో ఒప్పందం కుదుర్చుకొనడానికి సిద్ధమైనదని ఆయన అన్నారు.

గత 15 సంవత్సరాలుగా పాకిస్తాన్ ఇండియాకు అశాంతిని కలిగిస్తూనే వున్నదని అయితే భారత దేశంతో అది యుద్ధాన్ని కోరుతున్నదనడానికి ఏమీ కారణం లేదని. మనం ఎదుర్కొంటున్న చిక్కులను ఆధునగా తీసుకొని ప్రయోజనం పొందాలని అది ప్రయత్నిస్తున్నదని ఆయన చెప్పారు.

రాష్ట్రాల సరిహద్దు వివాదాలు, భాషా విభేదాలు మొదలైన అంతరంగిక చిక్కులను తొలగించి దేశ ప్రజలందరూ ప్రధాని నెహ్రూ చర్యలను బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత పరిస్థితి జాతీయ సమైక్యానికి ఒక పరీక్షవంటిదని ఆయన అన్నారు.

శ్రీ మీనన్ నేటి ఉదయం రక్షణ శాఖ సాంకేతిక శిక్షణ సంఘంవారు ని

ఒకనాడు గాంధీజీ బహూకరించిన రత్నం

[3 వ పేజీ తరువాయి]

కాంగ్రెసు నాయకులాయనకు స్నేహితులనియు సైన్యముల రాకపోకలు మొదలగు రహస్యములనుగూర్చి వారికాయన తెలుపుచుండెననియు, ఇంక నేమేమో సంగతులను కల్పించి చెప్పిరి.

దీనికితోడు ఆ సమయమున కాకతాళీయముగా జరిగిన మరికొన్ని సంగతులు పలనకూడ పూర్ణయ్యగారిపైన అధికారు లనుమానపడిరి.

17-11-1921 వ తేదీన వేల్సు యువరాజు బొంబాయిలో దిగినరోజున ఆయన భారతదేశ పర్యటనకు వ్యతిరేకులగు కాంగ్రెస్ వక్షపలంబు లెవరో కొన్ని నల్ల జెండాలను బెజవాడలో నక్కడక్కడి కట్టుటలో కొన్ని టెలిగ్రాఫ్ స్తంభమునకు కట్టిరి. దీని నొక దొరసాని చూచి పూర్ణయ్యగారికి చెప్పగా ఆయన తనబదినవానిని తీసివేయించిరి. గాని అధికారు లంతమాత్రమున తృప్తి చెందరైరి. ఇదికూడ నాయనపై నొక నేరముగ మోపిరి.

ఇదే సమయమున ఆయన దురదృష్టవశమున ఏగవల్లి వెంకట శివరావుకు ఆయన స్నేహితుడు వ్రాసిన 9-1-1922 తేదీగల పోష్టుకార్డు - డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ టెలిగ్రాఫ్స్ కేర్ ఆఫ్‌కు వ్రాయబడిన ఉత్తరము పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు పొరపాటున బట్టాదా చేయబడెను. అందులో నెట్టి విషయములును లేకుండా ఆ ఉత్తరము వ్రాసిన చెరణవల్లి వెంకటప్పయ్య తన బావగారు సహాయ నిరాకరణమునకు శిక్షింపబడిరను సంగతిని వ్రాసియుండెను. అంతట పోలీసువారు విచారించి మీ యింటనున్న బావమరదికి స్నేహితుని

మధురై దగ్గర రైలుక్రిందపడి ముగ్గురి దుర్మరణం

మధురై, అక్టోబరు 15 — ఇక్కడకు నాలుగు ఫర్లాంగులలోగల వగైనది పైగల రైలువంతెనమీద తిరువల్వేలి ఎక్స్‌ప్రెస్ రైలు క్రిందపడి ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. మరి యిద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

ఈ దుర్ఘటన నిన్న ఉదయం పదిగంటలప్పుడు జరిగినది.

పరిమోపులను నెత్తిన పెట్టుకొని ఈ వ్యక్తులు రైలు వంతెనపై నడుస్తూన్నారని, కాగా ఈ దుస్సంఘటనకు గురి అయ్యారని తెలుస్తున్నది.

ప్రైవేట్ ప్రెసిడెంట్ అస్సిస్టెంట్ మకారియోస్ నవంబర్‌లో కేరళను సందర్శించినప్పుడు డాక్టర్ ఆఫ్ లాస్ గౌరవ డిగ్రీని బహూకరించడానికి యూనివర్సిటీ ఏర్పాటుచేసినట్టు త్రివేంద్రం వార్త.

కావలెను

గృహ నిర్మాణములో అనుభవముగల ఇంజినీర్లు, ఓవర్సీర్లు, సూపర్‌వైజర్లు, పూర్తి వివరములతో

మధుర్గా రామ్ ప్రసాద్
జాలీ హిల్స్, హైదరాబాద్-4.
నకు దరఖాస్తులు పంపవలయును.

ప్రకటన

ఆక్సిలియర్ నర్సు, మిడ్‌వైఫ్ శిక్షణ
ఆంధ్రప్రదేశ్ - హైద్రాబాదు

1963 జనవరి 15వ తారీఖును డి ప్రారంభమయ్యే ఆంధ్రప్రదేశ్ ఆక్సిలియర్ నర్సు మిడ్‌వైఫ్ శిక్షణ కొరకు శ్రీ అభ్యర్థుల వద్ద నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

I. కావలసిన కనీసపు అర్హతలు — 1 వ తరగతి ఉత్తీర్ణులై యుండవలెను. మెట్రిక్యులేషన్‌గాని, అంతకు సమానమైన పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి ప్రత్యేక చూపబడును. II వయస్సు తేదీ: 1-1-1963 నాటికి 17 సంవత్సరములకు తక్కువగాక 30 సంవత్సరములకు మిక్కువగాక వుండవలెను. III శిక్షణ కాలపరిమితి: రెండు సంవత్సరములు IV శిక్షణ కాలములో ఇవ్వబడు భత్యములు (1) భత్యము (స్టయిపండు) 50 రూపాయలు నెల 1 కి. V పారములు అన్నియు ఆంగ్లేయ భాషలోనే నేర్పబడును.

ఈ క్రింది వివరములుగల దరఖాస్తులు 14-11-1962 తేదీ సాయంకాలము 5-గంటలోపుగా సూపరింటెండెంటు గవర్నమెంటు మెటర్నిటి హాస్పిటలు హైదరాబాదు వారికి చేరవలెయును.

(1) పూర్తిపేరు, (2) వయస్సు, పుట్టిన తేదీ, (3) ప్యాసయిన తరగతి (ఏ భాషలో గుర్తింపబడ్డది) (4) జన్మస్థానము, (5) అభ్యర్థి అవివాహిత లేక వితంతువై వుండవలెను (6) మీ పూర్తి చిరునామా, (7) మీ పూర్తి చిరునామా ప్రాయబడి పోస్టేజి బిళ్లలు అంటించిన కవరు జత చేయబడవలెను. (8) దరఖాస్తు పారము అభ్యర్థులు తమ స్వంత అక్షరములలోనే వ్రాయవలెను. (7) ఆంగ్లేయ భాష పూర్తిగా తెలిసినవారే దరఖాస్తులు పెట్టవలెను.

పిలిచినప్పుడు వారు తమ స్వంత ఖర్చులపై హైద్రాబాదు గవర్నమెంటు మెటర్నిటి హాస్పటలులో సెలెక్షను కమిటిలో హాజరు కావలెను.

సూపరింటెండెంటు,
గవర్నమెంటు మెటర్నిటీ హాస్పిటలు,
హైదరాబాదు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పేర్కొనబడిన చోట్లలో మా "ఆంధ్రజ్యోతి" దినపత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజెంట్లు కావలెను.

1. పెక్కులి (శ్రీకాకుళం జిల్లా)
2. తాడేపల్లిగూడెం (పశ్చిమ జిల్లా)

సర్క్యులేషన్ మేనేజరు
"ఆంధ్రజ్యోతి"

ఉపాధ్యాయుల జీవన ప్రమాణ సమస్య

పెరుగుతున్న ధరల దృష్ట్యా పరిశీలన జరపాలని శ్రీ యు. ఎన్. దేబర్ వివరణ

కటక్‌లో అఖిలభారత సెకండరీ విద్యాసభ ప్రారంభం

కటక్, అక్టోబర్ 15—

పెరుగుతున్న ధరల దృష్ట్యా ప్రాథమిక సెకండరీ ఉపాధ్యాయుల జీవన ప్రమాణం సమస్యను పరిశీలించాలని శ్రీ యు. యన్. దేబర్ నేడిక్కడ అఖిలభారత సెకండరీ విద్యా మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

1950-51 సంవత్సరంలో సెకండరీ పాఠశాల ఉపాధ్యాయుల సగటు వేతనం 85.5 రూపాయలుగా అంచనా వేశారని ఆయన అన్నారు. అయితే 1959-60 లో ఆ వేతనం 109.5 రూపాయలకు పెరిగినది. ఈ పెరుగుదలను కాస్తా అధికధరలు స్వాహా చేసివేసినపనికూడా ఆయన చెప్పారు. కాగా అధిక సంఖ్యాక ఉపాధ్యాయులు బాధలకు లోనౌతున్నారని ప్రవేటు పాఠశాలలలో పనిచేయువారి వేతనాలు ప్రభుత్వ పాఠశాలలలో పనిచేయు ఉపాధ్యాయుల స్థాయికి తీసుకువచ్చేందుకు చర్యలు గైకొన్నారని కూడా ఆయన వివరించారు.

కాగా ఉపాధ్యాయులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని వారి పిల్లలకు ఉన్నత విద్యాస్థాయివరకు ఉచిత విద్యాబోధన సౌకర్యం కలిగించాలని కూడా శ్రీ దేబర్ చెప్పారు.

ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యల విషయమై శ్రీ దేబర్ ప్రస్తావించారు.

మూడు ప్రాథమిక సమస్యల విషయమై ఈ మహాసభ పరిశీలించాలని ఆయన అభ్యర్థించారు.

దేశ అభివృద్ధి, సమైక్యత దేశభద్రతల విషయమై ఉపాధ్యాయులు అవలంబించవలసిన వైఖరిని వారి పాత్రను ఈ మహాసభ నిర్వచించాలని కూడా ఆయన వివరించారు. భాషా పాఠములను రూపొందించడంలో ఉత్పన్నమయ్యే సమస్యలను సమగ్రంగా ఆలోచించాలని కూడా ఆయన అభ్యర్థించారు.

సగటు జాతీయ ఉత్పత్తితో పోల్చి చూచినట్టయితే భారత ప్రభుత్వం విద్యకై వ్యయపరచే మొత్తం తక్కువని కూడా ఆయన వివరించారు. కొన్ని ఆసియా దేశాలతోను, పశ్చిమ దేశాలతోను పోల్చినట్టయితే మన దేశంలో నూటికి ఒక వంతు వ్యయపరచుతున్నామని అయితే సింహళంలో నూటికి 4.3 వంతులు వ్యయపరచుతున్నారని పశ్చిమ దేశాలలో నూటికి మూడు వంతులకు పైగానే అర్పు చేస్తున్నారని శ్రీ దేబర్ సంఖ్యా వివరాలతో సహా విశదీకరించారు.

మన దేశంలో బడిపిల్లలు ముఖ్యంగా బాలికల పాఠశాల హాజరు విషయమై ఆయన ప్రస్తావించి ఈ విషయంలో అనేక రాష్ట్రాలలో అసమానతలు వున్నాయని చెప్పారు.

"అమెరికాతో భారతదేశాన్ని పోల్చం, అయితే మనదేశ పరిస్థితిని సరిపోల్చి చూచినట్టయితే మనం ఎంత వెనుకబడి వున్నామో బోధపడగలదు. అమెరికాలో 14-17 సంవత్సరాల వయస్కులైన యువకులు నూటికి 70 మంది సెకండరీ విద్యను పూర్తిచేస్తారు. కాగా వీరిలో నూటికి 45 మంది కళాశాలలో విద్యాభ్యాసం చేస్తారు. అయితే మనదేశంలోని సెకండరీ పాఠశాలలో 22,32,000 విద్యార్థులలోను అయిదు లక్షలమంది ఉత్తీర్ణులవుతారు. మొత్తం పరీక్షలలో ఉత్తీర్ణుల సంఖ్య పది లక్షల మేరకు మాత్రమే వుంటుంది." అని శ్రీ దేబర్ వివరించారు.

శిక్షణ పొందిన ఉపాధ్యాయుల విషయమై ఆయన ప్రస్తావించి ప్రస్తుతం పరిస్థితి మెరుగుగానే వున్నదని అయితే ఇంకా ఈ స్థితిని మరింత మెరుగు పర్చవలసిన అవసరం మాత్రం వున్నదని చెప్పారు.

1958-59 లో నూటికి 60.5 వంతుల మంది పట్టభద్రులైన ఉపాధ్యాయులు శిక్షణ పొందారని నూటికి 74.2 వంతుల మంది పట్టభద్రులైన స్త్రీలు శిక్షణ పొందారని ఆయన వివరించారు.

అయితే నూటికి 30 మంది ఉపాధ్యాయులు ఇంకా శిక్షణ పొందని వారేనని ఆయన చెప్పారు. మొత్తం ఉపాధ్యాయులలో పట్టభద్రులైనవారు నూటికి 49.3 వంతుల మంది పురుషులు, నూటికి 48.1 వంతు మంది స్త్రీలు వున్నారని ఆయన చెప్పారు.

"నేటి గడ్డుపరిస్థితులలో మీ విశ్రాంతి కాలంలో మాతృభూమికి సహాయపడే విధంగా చేయగలిగినదంతా చేయా"లని ఆయన ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.

కేరళ రాష్ట్రంలో పాకిస్తానీయులు

రాష్ట్ర హోం మంత్రి శ్రీ చాకో వివరణ

తిరువేంద్రం, అక్టోబర్ 15—కేరళ హోంమంత్రి శ్రీ పి. టి. చాకో నేడు అసెంబ్లీలో మాట్లాడుతూ, కేరళలో వున్న 67 మంది పాకిస్తానీయులు వారివీసాకాలం పూర్తి అయినప్పటికి, తమ స్వదేశం వెళ్ళిపోలేదని చెప్పారు.

శ్రీ పి. గోపాలన్ (కాంగ్రెస్) అడిగిన ఒక ప్రశ్నకు హోం మంత్రి సమాధానమిస్తూ, ఈ పాకిస్తానీయులలో ముగ్గురు తమకు ఇండియాలో పౌరసత్వం కావాలని కోరుతూ, కోర్టులో పిటిషన్లు దాఖలు జేసుకున్నారని, మిగిలిన వారిలో చాల మంది మలబార్‌లో దాగుకొని వున్నారని తెలియజేశారు.

ఈ పాకిస్తానీయులు గుర్తింపబడిన వెంటనే పాకిస్తాన్‌కు వారిని పంపివేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఒంగోలు పంచాయతీ సమితి రద్దు

హైదరాబాద్, అక్టోబర్ 15—ఒంగోలు పంచాయతీ సమితి సెప్టెంబర్ 26 వ తేదీ నుంచి ఒక సంవత్సరంపాటు రద్దు చేయబడినట్టు గెజెట్‌లో ఒక ప్రకటన చెయబడింది.

ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రజల ఉత్సాహం

అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రేత్ ప్రశంస

వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు అమెరికా చేస్తున్న సహాయం వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—

అమెరికా రాయబారి ప్రొఫెసర్ జె. కె. గాల్‌బ్రేత్ అమెరికా సహాయంతో నిర్మిస్తున్న కొన్ని ప్రాజెక్టులను సందర్శించి నిన్న ఇక్కడకు తిరిగి వచ్చారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రజలు ఉత్సాహవంతంగా పాల్గొని పని చేసున్నారని ఆయన తెలియజేశారు.

శ్రీ గాల్‌బ్రేత్ పదిరోజులపాటు పర్యటించారు. వీరు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ లలోని ప్రాజెక్టులను సందర్శించారు.

శ్రీ గాల్‌బ్రేత్ సందర్శించిన ప్రతి ప్రాజెక్టువద్ద ఆయన అక్కడి పనివారితో కలనిపోయారని, వారితో కలసి పొలాలు తీయించుకున్నారని, ఆయనతోపాటు పర్యటించిన పి. టి ఐ ప్రత్యేక విలేకరి తెలియజేశారు.

ప్రాజెక్టు అధికారులను, ప్రాజెక్టునిర్మాణం విషయమై ప్రశ్నలువేసి వాటికి సంబంధించిన సమాచారం తెలుసుకొనడమేగాక, ఆర్థికవెత్తగా వారికి కొన్ని సమస్యలకు పరిష్కార మార్గాలను కూడ సూచించారని విలేకరి తెలిపారు.

ఉదాహరణకు, బొకారో ఉక్కు ఫ్యాక్టరిని శ్రీ గాల్‌బ్రేత్ సందర్శించినప్పుడు, ఫ్యాక్టరీకి సరఫరా అవుతున్న కాకిరాయి విషయమై ఫ్యాక్టరీ అధికారులను ప్రశ్నించారు. ఇనుము లోహం పాలు 58 నుంచి 64 శాతం వరకు వున్నదని వారు తెలియజేయగా, కొన్ని యూరపియన్ ఉక్కు ఫ్యాక్టరీలకు సరఫరా చేయబడుతున్న 35 శాతం కాకిరాయితో పోల్చినప్పుడు, ఇది సమంజసమేనని పేర్కొన్నారు.

ఆర్థిక సహాయంలో అమెరికా ముందడుగు

ఇండియాకు ఆర్థిక సహాయం చేస్తున్న దేశాలలో అమెరికా ప్రథమ స్థానంలో వున్నది భారత ఆర్థికాభివృద్ధి సాధనకై అమెరికా ఇంతవరకు 2,113 కోట్లరూపాయలు సహాయం చేసింది.

అమెరికా విదేశ సహాయం బిల్లులో కోత జరిగి తీర్మానించినప్పటికి, మనదేశంలో నిర్మింత తలపెట్టిన విద్యుచ్ఛక్తి తదితర ప్రాజెక్టుల విషయమై ఉభయదేశాలమధ్య కుదుర్చుకొనే ఒడంబడికలపై త్వరలోనే సంతకాలు జరుగనున్నాయి. ఈ కొత్తఒడంబడికల ననుసరించి అమెరికా మనదేశానికి 210 కోట్ల రూపాయలు సహాయం చేస్తుంది. దీనితో మొత్తం 2,223 కోట్లకు చేరుతుంది.

ఇంత పెద్దమొత్తాన్ని ఉదారమైన నిబంధనలపై అమెరికా మనదేశానికి సహాయంగా అందజేస్తుంది. ఇందులో కొన్నిఋణాలను, నలభై సంవత్సరాలలో తిరిగి చెల్లించవచ్చునని, మొదటి పదేళ్ళవరకు చెల్లింపు కార్యక్రమం ప్రారంభం కాదని తెలుస్తున్నది.

అభివృద్ధి చెందుతున్న ఇండియా వంటి దేశం తిరిగి చెల్లించడంలోగల ఇబ్బందులను అమెరికా గుర్తించినది కాబట్టే తనవలనే, ఇతర పశ్చిమ రాజ్యాలుకూడ ఉదారమైన నిబంధనలతో ఋణ సౌకర్యాలు కలుగజేయాలని కోరింది.

అమెరికా అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని, వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి వినియోగిస్తారు. రిహాండ్, నాగార్జున సాగర్ వంటి పెద్ద నదీలోయ ప్రాజెక్టులకు, వినియోగిస్తారు.

అమెరికాలోని వివిధ సంస్థలు అందజేసే ఋణాలలో, 20 లక్షల కిలోవాట్‌ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల విద్యుత్ కేంద్రాలను నిర్మిస్తారు.

అమెరికా ఆర్థిక సహాయంతో నిర్మింతబడుతున్న విద్యుచ్ఛక్తి కేంద్రాలలో ప్రముఖమైనవి. బీహారులోని జరాసి, చంద్రపురా కేంద్రాలు, పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్, మైసూరులోని భారావతి, ఉత్తర ప్రదేశ్‌లో రిహాండ్, అహమ్మదాబాద్, కాంబే, (గుజరాత్), కేరళలోని పాంబకికి ప్రాజెక్టులు.

నదీలోయ ప్రాజెక్టులకు విద్యుత్కేంద్రాలకు మాత్రమే అమెరికా చేస్తున్నసహాయం మొత్తం 382.3 కోట్ల రూపాయలు.

రైల్వే శాఖలో ఉపయుక్తమైన పరికరాలు, డీసెల్‌లు, ఎలక్ట్రికల్‌లోకోమోటివ్ ఇంజనులు, కోచ్‌లు, మొదలైనవానిని సమకూర్చుకొనే నిమిత్తం అమెరికా 96.6 కోట్ల రూపాయల ఋణం మంజూరు చేసింది. ఈ ఋణ సహాయం ద్వారానే ప్రస్తుతమున దేశానికి మూడు వందల డీసెల్ ఇంజన్లు అమెరికానుంచి దిగుమతి చేయబడుతున్నాయి.

అమెరికా అందజేస్తున్న మరొక ప్రయోజన కరమైన సహాయం, గోధుమ నిల్వలు, పత్తి దిగుమతులు. వీనిని పి.ఎల్. 480 ఒడంబడిక ననుసరించి, రూపాయి తెల్లింపు పద్ధతిపై మనదేశానికి దిగుమతి చేస్తున్నది.

ఇప్పటివరకు 15.85 మిలియన్‌ల మెట్రిక్ టన్నుల గోధుమ దిగుమతి చేయబడింది

ఇండియా కోరినవిధంగా ఏరులక్షల నేత్రపత్తి త్వరలో దిగుమతి కానున్నది. వీనివల్ల దేశంలో పత్తి ఉత్పత్తులలో కలిగిన కొరత కొంతవరకు సడలుతుందని భావిస్తున్నారు.

నేపాల్ మంత్రుల ప్రసంగాల ధోరణి

స్వతంత్రంగా జీవించడమా, విదేశీయుల కీలుబొమ్మగా వుండడమో తేల్చుకోవాలట

ఖట్మండూ, అక్టోబర్ 15—

స్వాతంత్ర్యంతో జీవించడమో, లేదా విదేశీయుల చేతులలో కీలుబొమ్మగా వుండడమో నేపాల్ ప్రజలు నిర్ణయించుకోవలసిన సమయం వచ్చినదని నేపాల్ హోం మంత్రి శ్రీ వి. థాపా హెచ్చరించినట్టు తెలియవచ్చింది.

శ్రీ థాపా దక్షిణ నేపాల్‌లో పర్యటన జరుపుతున్నారు ఆయన చేస్తున్న ప్రసంగాల ధోరణి ఇంకా ఇలావున్నది:

"స్వతంత్ర జాతిగా వికసించాలని ఆకాంక్షించేవారు దేశంలోపలనే వున్నారు. వారు నిర్మలమైన రాజ్య నాయకత్వాన పురోగమించడానికి కృతనిశ్చయులైనారు

"దేశం ప్రస్తుతం ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నది. నేపాల్ ప్రజల మనుగడకే ఇప్పుడు ప్రమాదం వాటిల్లినది. ప్రత్యర్థిని ఎదుర్కొనడం ధైర్యసాహసాలు గలవారి కర్తవ్యం."

ప్రస్తుతం జిల్లాలలో పర్యటన జరుపుతున్న మరొక నేపాల్ మంత్రి కూడా ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, ఇండియా, నేపాల్ దేశాలమధ్య చిరకాలంగా వున్న మత, సాంస్కృతిక సంబంధాలను విచ్ఛిన్నం చేయడానికి కొన్నిశక్తులు చేస్తున్న ప్రయత్నాల గురించి ఇండియా ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించాలని కోరినట్టు తెలుస్తున్నది.

ఇండియా వ్యతిరేక ప్రదర్శన ప్రతిపాదన విరమణకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 15—ఇండియాకు వ్యతిరేకంగా రేపు ఖట్మండూలో ప్రదర్శనను నిర్వహించే ప్రతిపాదనను విరమించవలసిందిగా పౌరసంఘాన్ని నేపాల్ ప్రభుత్వం కోరింది.

ఈ మేరకు బాగ్మతి జోనల్ కమిషనర్ నేటి ఉదయం ఒక నోటీసును జారీచేశారు.

ఈ ప్రదర్శన నిర్వహించిన పక్షంలో దుష్ట శక్తులు ప్రబలి, అవాంఛనీయ సంఘటనలు జరగడానికి దారితీయ వచ్చునని ధైర్యసాహసాలకు ప్రఖ్యాతి పొందిన నేపాల్ ప్రజలకు అట్టి సంఘటనలు కళంకాన్ని తెచ్చిపెట్టగలవని ఈ నోటీసులో జోనల్ కమిషనర్ తెలియజేశారు.

'రాజకీయాలు దేశానికి మేలు చేయవు'

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వివరణ

కటక్, అక్టోబరు 15—ప్రజల మనస్తత్వాలను మార్చడం కష్టమని భావించే తాను రాజకీయాలనుంచి వైదొలగినట్లు సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మొన్న ఇక్కడ ఒక సభలో మాట్లాడుతూ చెప్పారు.

రాజకీయాలు ఎన్నికల జ్వరాన్ని ప్రేరేపిస్తాయని వాటివల్ల దేశానికి మంచి జరుగబోదని కూడా ఆయన చెప్పారు.

క్రీడాభిరామం

మొయిన్ ఉద్‌దౌలా క్రికెట్:

ఎ. సి. సి. జట్టుచే 345 పరుగులు

హైదరాబాద్ జట్టుచే బ్యాటింగ్ ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 15—మొయిన్ ఉద్‌దౌలా గోల్డ్‌కప్ క్రికెట్ నెమి ఫైనల్స్ పోటీలో అసోసియేటెడ్‌సిమెంట్స్ కంపెనీ జట్టు నిన్న 345 పరుగులు చేసి అవుటయ్యింది. అట ముగియడానికి 20 నిముషాలు ముందుగానే ఎ సి.సి. జట్టు అవుటయ్యింది.

తర్వాత హైదరాబాద్ జట్టు బ్యాటింగ్ ప్రారంభించి వికెట్ నష్టపోకుండా 12 పరుగులు చేసింది.

ఎ. సి. సి. జట్టులో డి. ఎన్. సర్దేశాయి అత్యంత ప్రతిభావంతంగా ఆడి 81 పరుగులు చేశారు. సర్దేశాయి, రేగెలు కలసి 96 పరుగులు చేశారు. సర్దేశాయి మొత్తం 105 నిముషాలసేపు బ్యాటుచేసి 10 బౌండరీలతో సహా 81 పరుగులు చేశారు

బావునిడ్ కర్లి మొత్తం 169 నిముషాలసేపు బ్యాటుచేసి, తొమ్మిది బౌండరీలతో సహా 67 పరుగులు చేశారు.

హైదరాబాద్‌జట్టు ఫీల్డింగ్ చాలా నీరుత్సాహకరంగా వుంది. ఫీల్డింగ్‌లో కాని, కాచింగ్‌లో కాని మెప్పించలేక పోయారు.

బౌలింగ్ ప్రారంభించిన హనీఫ్ ఖాన్ మొదటి ఓవర్‌లోనే ఇంద్రజిత్‌సింగ్ వికెట్ నష్టపరిచారు.

జయసింహ రెండు వికెట్లు, కరీం మూడు వికెట్లు నష్టపరిచారు.

స్కోరు వివరాలు

ఎ. సి. సి, జట్టు (మొదటి ఇన్నింగ్స్) ఇంద్రజిత్ సింగ్ 4, రేగె 29, సర్దేశాయి 81, నడ్‌కర్ని 67, పి ఆర్. ఉమ్రిగర్ 22, వాడేకర్ 9, దొడ్ 19, మంత్రి 4, ఆర్. పి. దేశాయి (నాట్ ఔట్) 51, వి. ఆర్. బోంద్రే 46 ఎస్. పి. నడ్‌కర్ని, ఎక్‌స్ట్రాలు 13. మొత్తం 345.

హైదరాబాద్ (మొదటి ఇన్నింగ్స్) అహిద్ అలీ(బ్యాటింగ్) 8 లలిత్ మోహన్ (బ్యాటింగ్) ఎక్‌స్ట్రాలు 4.

భారత హాకీ జట్టుకు మరొక విజయం

గన్‌స్టర్ఫో, అక్టోబర్ 15—బ్రిటన్‌లో పర్యటిస్తున్న భారత వైమానిక దళం హాకీ జట్టు నిన్న ఇక్కడ రాయల్ నౌకాదళం జట్టును 6-1 గోలుల తేడాతో ఓడించి మరొక విజయం సాధించింది.

ఆట సగభాగం పూర్తి అయ్యేసరికి భారత జట్టు రెండు గోలులు చేయగా ఇంగ్లండ్ జట్టు ఒక్క గోలు కూడా చేయలేదు.

హైదరాబాద్‌లో ఇండో-జర్మన్ కుస్తీ పోటీలు

హైదరాబాద్, అక్టోబర్ 15—జర్మనీ జట్టుకు భారతీయ జట్టుకు మధ్య కుస్తీ పోటీలు హైదరాబాద్‌లోని గోషామహల్‌లో వచ్చే నెల 9 వ తేదీన జరుగుతాయి.

లోగడ నవంబర్ 14, 15 తేదీలలో పోటీలు జరుగుతాయని ప్రకటించారు

వర్షాభావజనిత జట్టులో 17 మంది వస్తాదులు పాల్గొంటున్నారు. భారతీయ జట్టులో 25 నుంచి 30 మంది వరకు ప్రముఖ కుస్తీ వస్తాదులు పాల్గొంటారు.

జాతీయ బ్రిడ్జి చాంపియన్‌షిప్‌పోటీ

ఆంధ్ర జట్టు ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, అక్టోబరు, 15 — త్వరలో కలకత్తాలో జరుగబోవు జాతీయ బ్రిడ్జి చాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్ర బ్రిడ్జి అసోసియేషన్ తరపున పాల్గొనే వారిని ఎన్నిక చేయడానికి ఈ నెల 12 వ తేదీన ఇక్కడ అసోసియేషన్ సెలెక్షన్ కమిటి సమావేశం జరిగినది.

శాసన సభ్యులు శ్రీ యన్. వెంకటేశ్వరరావును ఈ జట్టుకు నాయకులుగా నిర్ణయించారు.

జట్టు సభ్యులుగా శ్రీయుతులు సి. సాంబశివరావు ఎ. రాధాకృష్ణమూర్తి కె. అప్పారావు యన్. తిరుమలరావు ఎ. సుబ్బరామయ్య కే. వీరయ్యచౌదరి జె యస్ యన్. ప్రసాద్ ప్రభృతులను నిర్ణయించారు.

విశాఖపట్నం ఫుట్‌బాల్ పోటీలు: జాదవ్‌పూర్ మైసూర్‌ల మధ్య 'డ్రా'

విశాఖపట్నం, అక్టోబర్ 15— ఇక్కడ జరుగుతున్న అంతర్ యూనివర్సిటీ ఫుట్‌బాల్ ఆటలపోటీలన దర్శించగా జాదవ్‌పూర్ యూనివర్సిటి, మైసూరు యూనివర్సిటీల మధ్య నేడు జరిగిన పోటీలో ఉభయులు చెరి నాలుగు గోల్స్ చేయడంవల్ల ఆట డ్రా అయింది.

కోయంబత్తూరు, అక్టోబర్ 15— భారత వాణిజ్య మండలుల సమాఖ్యలో సభ్యసంఘాలైన దక్షిణ ప్రాంతంలోని వాణిజ్య మండలుల సమావేశం అక్టోబర్ 23 వ తేదీన మద్రాసులో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ, మద్రాసు రాష్ట్రాలలోని వాణిజ్య మండలుల ప్రతినిధులు సమావేశంలో పాల్గొంటారు.

ఆంధ్ర విశ్వసాహితీ అనువాదపు పోటీలు

శ్రీ భీమసేన్ నిర్మల్‌కు ఉత్తమ బహుమతి

హైదరాబాద్, అక్టోబరు 15— ఆంధ్ర విశ్వసాహితీవారు ఇటీవల నిర్వహించిన అనువాదపు పోటీలలో తెనుగునుంచి హిందీలోనికి) శ్రీ భీమసేన్ నిర్మల్ అనువదించిన గ్రంథం ఉత్తమమైనదిగా నిర్ణయించి నూటపదహార్లు బహుకరించారు. శ్రీ అబ్బూరి రామకృష్ణారావు రచించిన 'నదీ సుందరిని'ని శ్రీ నిర్మల్ హిందీలోనికి అనువదించారు.

శ్రీ ఎన్.సి.ఎస్. వెంకటాచారి, దక్షిణ హిందీ ప్రచారసభ కార్యదర్శి శ్రీ సి హెచ్. లక్ష్మీనారాయణశర్మ ఈ పోటీలలో న్యాయనిర్దేశకులుగ వ్యవహరించారు.

హిందీ, ఇంగ్లీషు అనువాదపు పోటీలలో గెలుపొందినవారికి కూడా త్వరలో బహుమతులు ఇస్తారు.

తేజ్‌పూర్‌వద్ద విమాన ప్రమాదం

పైలట్ ఆఫీసర్ మృతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 5— తేజ్‌పూర్ సమీపంలో నేడు జరిగిన విమాన ప్రమాదంలో పైలట్ ఆఫీసర్ గిడియన్ మరణించినట్టు రక్షణశాఖ ప్రకటించింది.

ఈ విమాన ప్రమాదం గురించి దర్యాప్తుకు ఉత్తరువు జరిగినట్టుకూడా ఆ ప్రకటనలో వెల్లడించారు.

మూడేండ్ల బి. ఇ. "ఫైనల్" పరీక్షలు

హైదరాబాద్, అక్టోబర్ 15—పాత నిబంధనల ననుసరించి మూడేళ్ళ కోర్సుకింద బి. ఇ. (ఫైనల్) పరీక్షకు హాజరు కాగోరు అభ్యర్థులకు 1964 సంవత్సరం మార్చినెలలో ఆఖరుసారిగా ఈ పరీక్షలు నిర్వహింపబడతాయని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు కానివారు, లేక 1964 మార్చిలో చివరి అవకాశాన్ని వినియోగించుకొన లేకపోయినవారు, కొత్త నిబంధనల ననుసరించి జరిగే పరీక్షలకు హాజరు కావలసి వుంటుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది.

బారాబతి రాఫిల్

(1961 మే 4వ తేదీగల ఒరిస్సా ప్రభుత్వం ఉత్తర్వు నెం. 8431/పోల్ క్రింద అనుమతించబడినది.)

ఒరిస్సా స్టేట్ రెడ్‌క్రాస్ సొసైటి & బారాబతి స్టేడియంల సహాయార్థం పూర్వపు ఒరిస్సా రెడ్‌క్రాస్ మరియు ఒరిస్సా ఒలింపిక్ అసోసియేషన్ రాఫిల్స్‌ను ఇందులో విలీనం చేయడం జరిగింది.

30-9-62 తేదీన జరిగిన డ్రాలో పెద్దమొత్తాలను గెలుపొందినవారు

బహుమతి గ్రహీత పేరు :	కలెక్టరు పేరు :
మొదటి బహుమతి : రూ 1,10,000/-	
KN 4878 శ్రీ ప్రలాద్ ఓస్వాల్ 45, ఆంగ్రా రోడ్, కలకత్తా-15.	శ్రీ ప్రేమ్‌చంద్ గోస్వామి, 32, శరత్‌బోస్ వీధి, కలకత్తా-14
రెండవ బహుమతి : రూ 27,500/-	
RF 9131 శ్రీ ఎస్ జాగీర్‌సింగ్ సన్ ఆఫ్ ఎస్. హాబాసింగ్ విల్: రాప్‌మజ్రా పోస్టు కాలీ, పాటియాలా జిల్లా.	శ్రీమతి సుర్జిత్‌కౌర్ w/o లియాట్‌సింగ్, సబ్ పోస్టు మాస్టర్, కాలీ పోస్టు, పాటియాలా జిల్లా.
మూడవ బహుమతి : రూ 13,750/-	
LN 4328 మహమ్మద్ జుల్ఫికర్ 28, ఫుల్బాన్ రోడ్, కలకత్తా - 14.	శ్రీ బర్కత్ అలీ, C/o సమద్ బారివాలా, 28, ఫుల్బాన్ రోడ్, కలకత్తా 14.
నాలుగవ బహుమతి : రూ 5,500/-	
PK 7514 శ్రీ ఎ. ముత్తయ్యనాయకర్, సౌత్ స్ట్రీట్, పోస్టు, ఇలాయరసనేండల్, వయా కోవిల్‌పట్టి, తిరునల్వేలి జిల్లా, మద్రాసు స్టేట్.	శ్రీ ఎస్. జ్ఞానప్రకాశం, పోస్టు ఇలాయరసనేండల్, వయా కోవిల్‌పట్టి, తిరునల్వేలి జిల్లా, మద్రాసు స్టేట్.
రెండు అయిదవ బహుమతులు : ఒక్కొక్కటి రూ 2,750/-	
KE 9719 శ్రీ మగన్‌లి బాబాజీ నానిపతి ఎన్. ఎస్. మిల్స్, ఇంజనీరింగ్ శాఖ, కళ్యాణ్‌గంజ్, కైరా జిల్లా, గుజరాత్.	శ్రీ పాంచల్ తమన్‌లాల్‌శంకర్‌లాల్, ఎన్. ఎస్. మిల్స్ లిమిటెడ్, కళ్యాణ్‌గంజ్, రూమ్ నెం. 24, నడియాడ్, కైరా జిల్లా, గుజరాత్.
SE 3029 శ్రీ ఎస్. ఎస్. సి. గోపాల కృష్ణన్, 33 మదురకుప్పమెయిన్ లేన్, సౌత్ గేట్, మదురై, మద్రాస్ స్టేట్.	శ్రీ ఎస్.ఎస్ సి గోపాల కృష్ణన్, 33, మదురకుప్పమెయిన్ లేన్, సౌత్ గేట్, మదురై, మద్రాస్ స్టేట్.

(ప్రింటెడ్ బహుమతి జాబితాలకోసం సొంత చిరునామా వ్రాసిన కవర్లను పంపండి)

బారాబతి రాఫిల్ కమిటీ ప్రస్తుతం 1963 ఫిబ్రవరిలో "నూతన సంవత్సరం కానుక"ను సమర్పిస్తున్నది.

రూ 2,11,750/- లు గ్యారంటీ అయిన బహుమతులుగా చెల్లింపబడుతుంది.

మొదటి బహుమతి	రూ 1,10,000/-
రెండవ బహుమతి	రూ 27,500/-
మూడవ బహుమతి	రూ 13,750/-
నాలుగవ బహుమతి	రు. 5,500/-
రెండు అయిదవ బహుమతులు	రు. 2,750/- (ఒక్కొక్కటి)

ఇంకా రు. 1,100/-, రు. 550/-, రు 275/-, రు. 110/-, రు. 55/-, రు. 22/-గల 834 బహుమతులు

ముగింపు తేదీ 10-1-1963 డ్రా తేదీ 10-2-1963

బారాబతిరాఫిల్